



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 23 ఆగస్టు 2025 పేజీలు 16


## లా అండ్ ఆర్డర్ బాగుంటేనే
# రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయి





### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 22)
లా అండ్ ఆర్డర్ బాగుంటేనే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజా బహదూర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో నిర్వహించిన మహిళా పోలీసు అధికారుల మొట్ట మొదటి రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు సమావేశనికి రాష్ట ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . లా అండ్ ఆర్డర్ బాగుంటేనే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉండాలంటే అది పోలీసుల చేతుల్లోనే ఉంటుందని . రాష్ట అభివృద్ధిలో పోలీసులది కూడా ముఖ్య భూమిక అన్నారు. మిగతా 2లో

# బురాన్‌పల్లిని దత్తత తీసుకుంటా...

### అన్ని విధాల అభివృద్ధి చేస్తా.. : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి లో పల్లెల్లో పనుల జాతర – 2025లో భాగంగావివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు, బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... మిగతా 3లో

## పనుల జాతరతో ప్రగతి పరుగులు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): పనుల జాతర కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు పరు గులు పెట్టనున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్ర వారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మిగతా 2లో



# సమస్యల వలయంలో...సరస్వతీ నిలయం...

– 7 తరగతులకు కేవలం మూడు గదులు – పెచ్చులూడి పడుతున్న తరగతి గదులు

– ఒకే గదిలో కార్యాలయం, కంప్యూటర్ ల్యాబ్, 3వ తరగతి విద్యార్థులు, బియ్యం బస్తాలు – శిథిలావస్థలో వంటగది.

కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు22): పెచ్చులూడి పడుతున్న తరగతి గదులు... ఏడు తరగతులకు కేవలం మూడు గదులు... మూడింటిలో ఒక గది అసంపూర్తి నిర్మాణం... ఒకే గదిలో 3వ తరగతి విద్యార్థులు, కార్యాలయం, కంప్యూటర్ ల్యాబ్, బియ్యం బస్తాలతో స్టోర్ రూం, శిథిలావస్థలో వంటగది ... మిగతా 2లో



బియ్యం బస్తాల వద్ద 3వ తరగతి విద్యార్థులు



కొత్త ఆగిర్యాలలోని ప్రాథమికోన్నత పాఠశాల

# దమ్మాయిగూడ 2బిహెచ్‌కే

- కాలనీ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం - ప్రజల ఇబ్బందులపై శాఖలకి తక్షణ ఆదేశాలు




**మేడ్చల్ జిల్లా, ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 22):**
కీసర మండలం దమ్మాయిగూడలోని అహ్మద్‌గూడ 2బిహెచ్‌కే కాలనీలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ విసీ హాల్‌లో అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... మిగతా 3లో

# మహిళా శక్తి దేశ అభివృద్ధికి కీలకం

### –బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు –ఆలూర్‌లో బీజేపీ మహిళా సమ్మేళనం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) :
మహిళా శక్తి దేశ అభివృద్ధికి కీలకమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచెందర్‌రావు అన్నారు. చేవెళ్ల మండలంలోని ఆలూర్‌లో పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా మహిళా సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. మిగతా 2లో

# లా అండ్ ఆర్డర్ బాగుంటేనే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయి

**మొదటిపేజీ తరువాయి...** మొదట గా వుమెన్ పోలీస్ లో వుమెన్ అనే పదాన్ని వాడకుండా ఉండాలని. పోలీసుల ఎంపికలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్నప్పుడు మహిళ పోలీసులని వేరుచేసి మాట్లాడడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు . మహిళ పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితాగతిన కమిటీ వేసి శా యంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందని. దీని కారణం రాష్ట్ర పోలీసులు అంకితభావంతో పనిచేయడం వల్లనే ఈ ఘనత తమ రాష్ట్రానికి దక్కిందని వెల్లడించారు. పోలీస్ సిబ్బంది పిల్లలకు మంచి విద్యను అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా పాఠశాలను ప్రారంభించమని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని రక్షించుకునే వాతావరణ ఏర్పాటుకు భవిష్యత్తులో మరిన్ని వర్క్ షాప్ ల నిర్వహించాలని ఉన్నతాధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావిగుప్త,చీఫ్ కన్సర్వేటర్ సువర్ణ, డిజిపి జితేందర్, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ,శికాగోయల్, సౌమ్యా మిశ్రా, అడిషనల్ డీజీ లు స్వాతి లక్రా,బాలనాగదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతరతో ప్రగతి పరుగులు



**మొదటిపేజీ తరువాయి...** ఎంపిడివో బన్సిలాల్ ఆద్వర్యంలో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా గ్రామంలో అంగన్‌వాడీ, మహిళా సంక్షేమ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడంతో పాటు సామూహిక ఇంకుడు గుంతను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో అభివృద్దే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధి కార్యక్రమాలను పరుగున పెట్టించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిషలు కష్టపడుతున్నారన్నారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తిని అప్పుల కుప్పగా మార్చారని మండి పడ్డారు. కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని అందుకే తొందరగా ప్రాజెక్టు కుంగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా శక్తి దేశ అభివృద్ధికి కీలకం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చెందర్‌రావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహిళలు సమాజ నిర్మాణంలో, రాజకీయాల్లో, ఆర్థిక రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల అండదండలు బీజేపీ పార్టీకి లభిస్తే రాష్ట్రంలో నిజమైన మార్పు వస్తుందన్నారు. చేవెళ్ల ప్రాంతంలో తాగునీటి సమస్యలు, ఉపాధి అవకాశాల లోపం, మహిళల కోసం ప్రత్యేక వృత్తి శిక్షణ కేంద్రాల అవసరం ఉందని, బీజేపీ అధికారంలోకి వస్తే వీటిని ప్రాధాన్యంగా తీసుకుంటామన్నారు.మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని, వారిని ఉద్దరించడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కోట్ల రూపాయాల నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులను సక్రమంగా వినియోగించేలా ప్రజలు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం మాత్రమే మహిళలకు నిజమైన రక్షణ కల్పించగలదని తెలిపారు. అనంతరం పలువురు మహిళా కార్యకర్తలు తమ అనుభవాలను పంచుకుంటూ కేంద్ర ప్రభుత్వంలో పొందిన లాభాలను వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజభూపాల్‌గౌడ్, మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు సామ రవీందర్‌రెడ్డి, జయశంకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, ఆంజనేయులు, కృష్ణ, మల్లారెడ్డి, మధుమోహన్‌రెడ్డి, కృష్ణాగౌడ్ తదితరులు ఉన్నారు.

# సమస్యల వలయంలో...సరస్వతీ నిలయం...



అసంపూర్తి గది వరండాలో 6వ తరగతి విద్యార్థులు



అసంపూర్తి నిర్మాణ గది



పెచ్చులూడిన తరగతి గది

కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు22): పెచ్చులూడి పడుతున్న తరగతి గదులు... ఏడు తరగతులకు కేవలం మూడు గదులు...మూడింటిలో ఒక గది అసంపూర్తి నిర్మాణం... ఒకే గదిలో 3వ తరగతి విద్యార్థులు, కార్యాలయం, కంప్యూటర్ ల్యాబ్, బియ్యం బస్తాలతో స్టోర్ రూం, శిథిలావస్థలో వంటగది ... ఇలా సమస్యలతో మండల పరిధిలోని కొత్త ఆగిర్యాల ప్రాథమికోన్నత పాఠశాల సతమతమౌతుంది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలిలాఉన్నాయి.మండల పరిధిలోని కొత్త ఆగిర్యాల ప్రాథమికొన్నత పాఠశాలలో 1వ తరగతిలో 14 మంది విద్యార్థులు, 2వ తరగతిలో 8 మంది విద్యార్థులు, 3వ తరగతిలో 15 మంది విద్యార్థులు, 4వ తరగతిలో 9 మంది విద్యార్థులు, 5వ తరగతిలో నలుగురు విద్యార్థులు, 6వ తరగతిలో 17 మంది విద్యార్థులు, 7వ తరగతిలో 7 మంది విద్యార్థులతో మొత్తం ఏడు తరగతుల్లో 74 మంది విద్యార్థులుండగా, వీరికి భోదించేందుకు గాను 5మంది ఉపాధ్యాయులున్నారు. పాఠశాలలో 5 గదులు ఉండగా, రెండు గదుల్లో పెచ్చులుడడంతో, ఎప్పుడు ఎం ప్రమాదం జరుగుతుందోనని, ఒక గదిలో విద్యార్థులను కూర్చోబెట్టడం లేదు. మరో నాలుగు గదుల్లో ఒక గదిలో 1వ,2వ తరగతుల విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. రెండో గదిలో 4వ,5వ తరగతి విద్యార్థులను, మూడో గదిలో 3వ తరగతి విద్యార్థులతో పాటు అదే గదిలో కార్యాలయాన్ని, కంప్యూటర్ ల్యాబ్‌ను కొనసాగిస్తున్నారు. దీంతో పాటు అదే గదిలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం బస్తాలను వేసి స్టోర్ రూంగా వాడుకుంటున్నారు. బియ్యం బస్తాల మధ్యనే విద్యార్థులు తమ చదువును వెళ్లదీస్తున్నారు. నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిన గదిలో 7వ తరగతి విద్యార్థులను, వరండాలో 6వ తరగతి విద్యార్థులను కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు డిప్యూటేషన్‌పై వెళ్లిపోవడంతో, ఇంఛార్జితో పాఠశాలను నెట్టుకోస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండె వంటగది గోడ నెర్రెలిచ్చి పగుళ్లు రావడంతో రంధ్రాలు పడి శిథిలావస్థకు చేరుకుంది. తరగతి గది పక్కనే వంటశాల గది ఉండడంతో ఆ గది గోడలకు రంధ్రాలు పడడంతో ఆ గదిలోకి విషపురుగులు వస్తున్నాయని, దీంతో విద్యార్థులు భయాందోళనలతో చదువులను కొనసాగిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ఒక వైపు విషపురుగులు, మరో వైపు పెచ్చులూడుతున్న, శిథిలావస్థవకు చేరుకున్న గదులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సతమతవుతున్నారు. పాఠశాలలో ఇలా సమస్యలు తిష్టవేయడంతో, తమ పిల్లలను పాఠశాలకు పంపాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని, విద్యార్థుల తల్లిదండ్రులు జంకుతున్నారు. పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న గదులను పూర్తిగా తొలగించి, అదనపు గదులను మంజూరుచేసి నిర్మాణం చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కొత్త ఆగిర్యాల ప్రాథమికొన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కొత్త గదులను మంజూరు చేయండి

**అక్షయ్‌కుమార్, 7వ తరగతి.**

మా పాఠశాలలో ఉన్న తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఒక్కో గదిలో రెండు తరగతులను కూర్చోబెట్టి చదివిస్తున్నారు. మా పాఠశాలకు కొత్తగా గదులను మంజూరు చేయాలి.



అక్షయ్‌కుమార్, 7వ తరగతి.

## గదుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలిపాం.

**గాయత్రిదేవి, ఇంఛార్జి ఎంఈవో, కొందుర్గు**

మండల పరిధిలోని కొత్త ఆగిర్యాల పాఠశాలలో నెలకొన్న తరగతి గదుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలిపాం.

# సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 22) : ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతోపాటు సోమవారం నుండి ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వేను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ లో పారిశుద్ధ్యం వనమహోత్సవం, త్రాగునీటి వసతి ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు సోమవారం నుంచి ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని అన్నారు.వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో నిల్వ ఉన్న నీటి మొత్తాన్ని పారవేయాలి అన్నారు. ఓ.హెచ్.యస్.ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ తో శుభ్రం చేసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో డెంగ్యూ ,మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ , చికెన్ గున్యా , మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పాఠశాలలో, అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉంచకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లనుశుభ్రం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. వన మహోత్సవం పై సమీక్షిస్తూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను ఈ నెల 31వ తేది లోపు ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ గ్రౌండింగ్ చేసి బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చిన ఇండ్లకు పేమెంట్ చేయాలని, త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బురాన్‌పల్లిని దత్తత తీసుకుంటూ...

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్లను కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసిల్దార్ కు స్పీకర్ సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాలను ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ 2బిహెచ్‌కే కాలనీ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం




మొదటిపేజీ తరువాయి...

కాలనీలో నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలు కోరిన ప్రాథమిక పాఠశాల కోసం "జీరో ఎన్రోల్‌మెంట్" ఉన్న స్కూల్‌ను అక్కడికి మార్చేలా విద్యాశాఖను ఆదేశించారు. కాలనీలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని, తక్కువ ఓపి ఉన్న ఇతర దవాఖానల సిబ్బందిని ఇక్కడికి మళ్లించేం దుకు డిఎంహెచ్ఓ నివేదిక పంపాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుతో ఎన్నికలు జరిపి చిన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. కాలనీ సమీపంలో రేషన్ షాప్, బ్యాంకు ఖాతా ఓపెనింగ్, డ్రైనేజ్–వర్షపు నీటి పైప్‌లైన్, రూఫ్ మరమ్మత్తులు, వాటర్ ట్యాంక్ లీకేజీలు, ప్రహారీ నిర్మాణం, ఆట స్థలం వద్ద ఫెన్సింగ్, పిల్లల ఆటవస్తువులు, లిఫ్ట్ సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్‌కి కేసింగ్/ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గృహజ్యోతి పథకం అమలు కాలనీలోనూ జరుగాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రోడ్డు మలుపు దగ్గర ఫ్లాష్‌లైట్లు, స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి శాఖను, పారిశుద్ధ్యం, స్ట్రీట్‌లైట్లు బాగుచూడాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. వాసులు ఉపాధికై చిన్న వ్యాపారాలు చేసుకునేలా బ్యాంకుల ద్వారాలోన్లు ఇవ్వడానికి ప్రత్యేక మేళా నిర్వహించాలని ఎల్డిఎంను కోరారు. ఈ సమావేశం లో డిఈఓ విజయకుమారి, డిఎంహెచ్ఓ ఉమాగౌరి, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిడబ్ల్యుఓ శారద, జిల్లా హౌసింగ్ అధికారి రమణమూర్తి, జిహెచ్ఎంసి ఇంజనీర్, ఆర్‌అండ్‌బి అధికారి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, డిసిఓ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి..

- ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి




**పూడూర్ ,మెజర్ న్యూస్ (ఆగస్టు 22):** గణేష్ ఉత్సవాలను (పండగ)ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రతిష్టించే వినాయక మండపాలకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డీజే లకు పర్మిషన్ లేదని తెలిపారు. మండపాల వద్ద భద్రత, బందోబస్తు కోసమే గ్రామంలోని ప్రతి మండపం సమాచారం ఉంటే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలకు అవకాశం ఉందన్నారు. వర్షాకాలం కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ అధికారుల పర్మిషన్లతో పనులు చేయించుకోవాలని తెలిపారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. మండపాల వద్ద మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు, డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

# తెలంగాణ దళిత సంఘాల

## ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబా నియామకం




**కీసర, మేజర్ న్యూస్,(ఆగస్టు 22):** తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియమితులైన్నారు. శుక్రవారం రోజున హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న సానాది సాయిబాబ. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు సానాది సాయిబాబ మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేస్తానని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అంతవరకు పోరాడుతామని, అంతిమంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల వారికి పొందుపరిచినటువంటి హక్కుల సాధనకై నా నిరంతర పోరాటం ఉంటుందని తెలిపారు. నన్ను నమ్మి నాకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్, రాష్ట్ర యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జీ వనం రమేష్, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బయ్యారం రాజన్న, తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇల్లు నాణ్యత లేకుండా కడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి...

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్



**ధారూర్, మేజర్ న్యూస్ (ఆగష్టు 22):** మండల కేంద్రంలోని ఇందిరమ్మ నమూనా ఇల్లు నాణ్యత లేకుండా కడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నమూనాలో సిమెంటు సక్రమంగా లేదన్నారు. దర్వాజాలు,కిటికీలు సిమెంటు చౌకట్లు ఏర్పాటు చేశారని అవి నాణ్యత లోపించింది. గోడలకు సిమెంటు గోడలు దర్వాజాలు సక్రమంగా లేదు గట్టిగా వానగాలికి పడిపోయే సూచన ఉంది జిల్లా కలెక్టర్ మండల అధికారులు తక్షణమే నమూనా ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి నాణ్యతగా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళన చేస్తామని సిపిఎంగా ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కిష్టప్ప రవీంద్ర శ్రీకాంత్, లక్ష్మయ్య,శ్రీనివాస్, యాదయ్య, సత్తయ్య, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** గ్రామీణ ప్రాంతా క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు కుల్కచర్ల మండల ఎంపీఓ భాస్కర్ గౌడ్ వారి మాతృమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను ఎమ్మెల్యే చేతుల మీదగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సేవా దృక్పథం కలిగి ఉండడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, మోత్కూరు వెంకటేష్, స్థానిక నాయకులు భాను, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** సేవ్ హైదరాబాద్ చలో సచివాలయం పేరిట పిలుపునివ్వడంతో దోమ మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బొంగు మల్లేశంను ముందస్తు అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ 42 శాతం బీసీల రిజర్వేషల్ల అమలు విషయంపై రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో బాగంగా హైదరాబాద్ నగరంలో ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు, ప్రభుత్వం సరిగ్గా స్పందించడం లేదన్నారు.

# నేను అందరివాడిలా కాను.. ఆ వసూళ్లు నాకు రావు

▶▶ ఆలయ అభివృద్ధికి చేయి కలపండి చాలు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): సమాజంలో మనకంటూ ప్రత్యేకత ఉండాలంటే సమాజానికి మనం ఎంతో కొంత మంచి చేయాలని, మనం చేసిన మంచి కార్యక్రమాలే చిరస్థాయిగా నిలిచిపోతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని మహల్ ఎలికట్ట గ్రామంలో గల అంభా భవాని దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం రు.50 లక్షలు మంజూరు చేసిన క్రమంలో పట్టణ ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు, పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆద్యాత్మిక భావం పెరగాలని, ప్రశాంతమైన జీవన విదానం కోసం ఆద్యాత్మికత ఎంతో అవసరమన్నారు. దేవుడి ఆజ్ఞ లేనిదే ఏదీ జరగదని ఆ అమ్మవారి దయవల్లే ఈ రోజు సమావేశం నిర్వహించుకోవడానికి ఇంతమంది సమావేశమయ్యామన్నారు. ఆలయ అబివృద్ధికి దాతలు స్పందించి విరాళాలు ఇవ్వడం ద్వారా ఆలయంతో పాటు ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంతో మంది వ్యాపారాలు, పారిశ్రామిక వేత్తలు వారి పనులు చేసుకుంటూనే లాబాల్లో తనకు డబ్బులు ఇస్తామని వస్తుంటారని అలాంటి వాళ్లను తిరస్కరించినట్లు తెలిపారు. ప్రతి నెల ఒకరు లక్ష రూపాయలు ఇస్తామని వచ్చిన వారికి చాయ్, బిస్కట్‌లను పెట్టి మీ ఆ డబ్బుతో మీ ప్రాంతం అభివృద్ధి చేసుకోమని తెలియజేశానని పారిశ్రామిక వేత్తలకు గుర్తు చేశారు. అధికారం, పదవులు శాశ్వతం కాదని చేసిన మంచే మన వెంట నిలుస్తుందన్నారు. కొందరు నాయకులు పారిశ్రామిక వేత్తలను, వ్యాపారులను పీడించి పీల్చుకు తిన్నారని తాను ఆ పద్దతికి ఎంతో దూరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపుమేరకు వేదిక పైనే కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి రు.5 లక్షల విరాళాన్ని ప్రకటించగా కొందుర్గు సింగిల్ విండో చైర్మెన్ దామోదర్ రెడ్డి రు.2 లక్షలు ఇలా పలువురు దాతలు తమ విరాళాలను ప్రకటించారు. ఇలా మొత్తం మొదటి సమావేశంలోనే రు.21 లక్షలు అంబాభవాని మాత ఆలయానికి విరాళాలుగా దాతలు ప్రకటించారు. ఈ సమావేశంలో స్వాతంత్ర్య సమరయోదుడు నాగిళ్ల గోపాల్‌గుప్తా, మున్సిపల్ మాజీ చైర్మెన్ నరేందర్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ ముత్యాల రాజు, మాజీ జెడ్పిటిసిలు వెంకట్రాంరెడ్డి, విశాల శ్రావన్‌రెడ్డి, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, జర్నలిస్టు కేపి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, కొత్తూరు సుదర్శన్ గౌడ్, మదురాపురం మాజీ ఎంపిటిసి బార్గవ్‌కుమార్ రెడ్డి, నాయకులు పీనమోని శ్రీనివాస్, అగ్గనూరి విశాల, కృష్ణవేణి, లతాశ్రీశైలం గౌడ్, అరుందతి రెడ్డి, బొమ్మ అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, శ్రీనునాయక్, ముబాకర్, ఖదీర్, ఆలయ కమిటీ డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్తక వ్యాపారస్తుల సంఘం నూతన కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): కందుకూరు మండల కేంద్రంలో వర్తక వ్యాపారస్తుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్‌హాల్లో ఏర్పాటు సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షులుగా గుండ్ర అనిల రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొండూరి ప్రవీణ్, సామల దయాకర్ రెడ్డి, ఎల్మటి ఇంద్రాసేనారెడ్డి, సుంకసాని భూమిరెడ్డి, సాద నాగేశ్వర్‌రెడ్డి, గంగుల మహిపాల్‌రెడ్డి, పులి సత్తయ్య, సురసానిలక్ష్మారెడ్డి, టంకరి లక్ష్మారెడ్డి, కాసోజు ప్రశాంత్ చారీ, రాము, మార్వాడి సభ్యులను ఎన్నుకున్నారు.

# కేంద్రం మంత్రికి స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): కేంద్ర మత్స్య,పాడి పరిశ్రమల శాఖ మంత్రి సహాయమంత్రి ఎస్పీ సింగ్ బాఘేల్, ఎంపీ ఈటల రాజేందర్‌ను ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం కందుకూరు మండలం కొత్తూర్ రెవెన్యూ పరిధిలోని గూడూరు గేట్ సమీపంలో అత్యాధునిక చెరువుల పెంపకం కేంద్రాన్ని కేంద్రమంత్రి సందర్శించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌మోర్చ నాయకులు పల్లె కృష్ణ గౌడ్, రాష్ట్ర దళిత మోర్చ నాయకులు బండి నర్సింహ, మండల ఉపాధ్యక్షులు భూమిరెడ్డి, సీనియర్ నాయకులు మాసన్నగారి వెంకట్‌రెడ్డి, యువమోర్చ నాయకులు తాళ్ల నరేందర్, మహేందర్ పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారుల ఆకస్మిక పర్యటన

▶▶ రాష్ట్ర, జిల్లా అధికారులతో కలిసి ఇర్విన్‌లో ఎన్ఎల్ఎమ్ పథకం గొర్రెల పెంపకం షెడ్డు పరిశీలన

▶▶ మాడ్గుల పశువైద్యకేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): మాడ్గుల మండలంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వ జాయింట్ సెక్రెటరి డాక్టర్ ముత్తుకుమారస్వామి, కేంద్రప్రభుత్వ జాయింట్ కమీషనర్ హెచ్.ఆర్ ఖన్నాలు తెలంగాణ ప్రభుత్వ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లీశ్వరి, రాష్ట్ర ప్రభుత్వ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటయ్యగౌడ్, జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మధుసూధన్, డాక్టర్ శ్రీనివాస్‌రావు, మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారిలతో కలిసి మండల పరిధిలోని ఇర్విన్‌లో నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎమ్) పథకం ద్వారా నిర్వహిస్తున్న సూధిని మంజులశ్రీనివాస్‌రెడ్డిల గొర్రెల పెంపకం షెడ్డును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. షెడ్డు నిర్వాహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మంజులశ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఉన్నతాధికారులు డాక్టర్ ముత్తుకుమారస్వామి,డాక్టర్ మల్లీశ్వరీలకు గొర్రెల పెంపకం షెడ్డు నిర్వాహకులు సూధిని మంజుల శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పూలమొక్కలను బహూకరించారు. అనంతరం మాడ్గుల మండలకేంద్రంలోని పశువైద్యశాలను కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుని వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయాచోట్ల ఉన్నతాధికారులు సందర్శించిన సమయంలో మాడ్గుల, ఇర్విన్ పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్, జెవిఓ బి. రాజరాములు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది ఎం. కుమార్, శివప్రసాద్, జంగయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని, కుటుంబానికి ఎంతగానో ఆర్థికంగా తోడ్పడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన మండలంలోని ఆరుట్ల, లోయపల్లి, జాపాల, తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు రూ. 5,91,000 వేల విలువైన చెక్కులను ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్పోరేట్ స్థాయి వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. సీఎం సహాయనిధి వచ్చేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు అనంగళ్ల యాదయ్య, జిలమోని సత్తయ్య, ఎండీ సలాం, కావలి శ్రీనివాస్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, సొప్పరి దశరథ, ఓరుగంటి లింగమయ్య గౌడ్, మాదగోని జంగయ్య గౌడ్, దండేట్కర్ మహేందర్‌జీ, ఓరుగంటి మహేష్ గౌడ్, సింగారం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు : తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-22) : ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు సాధ్యం అవుతుందని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇంకుడు గుంతకు ఎంపీడీఓ శ్రీవాణితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పడిన ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపడితే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తవన్నారు. భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా ఉండాలంటే గ్రామాల్లో ఇంటికో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలన్నారు. ఇళ్లల్లో నిత్యవసరాలకు వాడుకునే నీటిని రోడ్ల పైకి వెళ్లకుండా ఇంకుడు గుంత లోకి మళ్లిస్తే పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు పెంపు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన వారికి సాయం అందిస్తున్నారా లేదా....



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): వర్షాలకు నష్టపోయిన వారికి సాయం అందిస్తున్నారా లేదా అని మణికొండ మున్సిపల్ ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న శివాలయం ప్రహరిగోడ పటిష్టమైన స్థాయిలో లేకపోవడం వలన కూళి 4 ఇండ్లు నేలమట్టం కావడం వల్ల నష్టపోయిన వారికి సహయ సహకారాలు అందించాలని, గోడ కూలిన తరువాత ఆలయ నిర్వాహకులపై చేపట్టిన చర్యలు ఏమిటని ఎండోమెంట్ అధికరులపైన చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. చిత్రపురి కాలనీ కైరోస్‌స్కూల్ పక్కన గల పెద్ద గొడ కూలడం, అందుకు అధికారుల స్పందన ఏమిటో అని సంబంధిత కమిటి వారికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారా లేదా అని ప్రజా సంక్షేమం కొరి అధికారులు చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.



# పనుల జాతరతో పల్లెల్లో మౌళిక వసతుల కల్పన

- తాండూరు నియోజక వర్గంకు రూ.8 కోట్ల నిధులు మంజూరు
- మార్చి 31 వరకు శంకుస్థాపన చేసిన పనులు పూర్తి
- కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధి పనుల టెండర్‌లు పూర్తి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



అంగన్‌వాడీ భవనంకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ మండల ఇందూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 22)ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పల్లెలో వౌళిక వసతులు పూర్తి చేయడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల బండపల్లి, సిద్దన్న మడుగుతాండ , ఇందూరు గ్రామాలల్లో నూతనంగా నిర్మించే అంగన్‌వాడీ, గ్రామ పంచాయతి భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందూరు గ్రామంలో రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందచేశారు. ఉపాధి హమి పథకం (యన్‌ఆర్‌ఈజీఎస్)ద్వార పలు గ్రామాలల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరుగని అభివృద్ధి రెండేళ్ల పాలనలో చేయించి చూయించడం జరిగిందన్నారు.పదేళ్ల నుండి రేషన్‌కార్డులు, పేదలకు ఇండ్లు లేక లబ్ధిదారులు ఎంతో ఎదురు చేశారని, వారి కళను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంతి ఎనుముల రేవంతురెడ్డి అధ్వర్యంలో అమలు చేయడం జరిగిందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఏడాది లోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పేరుగాంచిన కోటపల్లి ప్రాజెక్టుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, ముఖ్యమంత్రి రేవంతెరెడ్డి ద్వార కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి రూ.90కోట్ల నిధులు మంజూరు చేశారని, వాటి టెండర్‌లు కూడ పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే తెలియచేశారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రి సీతక్క సహకారంతో తాండూరు నియోజక వర్గం అభివృద్ధికి రూ.8కోట్ల నిధులు మంజురయ్యాయని ఎమ్మెల్యే తెలియచేశారు. భారీ వర్షాలు పూర్తి అయిన వెంటనే తాండూరు– హైద్రాబాద్, తాండూరు– సంగారెడ్డి రోడ్ల పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇందూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు గదులు సరిపోక, పాత భవనం శితిలావస్థకు చేరడంతో గదులు లేక విద్యార్థులు ఆరు భయట కుర్చోని విద్యాభోదనలు చేస్తున్నారని ,త్వరలో కొత్త గదులు మంజురు చేయాలని తట్టెపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ సర్పంచ్ ప్రకాశం, బంద్యప్పతో పాటు గ్రామ ప్రజలు తెలియ చేయడంతో వెంటనే స్పందించి ఎమ్మెల్యే త్వరలో నూతన భవనాలకు నిధులు మంజురు చేసి పూర్తి అయ్యేల చుస్తానని ఎమ్మెల్యే హమి ఇచ్చారు. రైతులకు రైతు బందుతో పాటు రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి ఏఎంసీ చైర్మన్ గడ్డకింది ఆంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, మాజీ చైర్మన్ బుజ్జమ్మ, పెద్దేముల్ మండల ప్రత్యేకాధికి సత్యనారాయణ, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్, తట్టెపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ నరేందర్ సేట్, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి ,కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాద్యక్షుడు నల్లా ఎల్లారెడ్డి, మహిళ సంఘం జిల్లా మాజీ అధ్యక్షురాలు శోభరాణి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మాజీ అధ్యక్షులు కోమ్ము గోపాల్‌రెడ్డి, దాసరి నర్సిములు, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం , మైనార్టీ సెల్ నాయకుడు రియాజ్,మాజీ సర్పంచ్‌లు ప్రకాశం, మధుసుదన్‌రెడ్డి, శివరాం, బాబుసింగ్, వెంకటయ్య, రాంరెడ్డితో నాయకులు ప్రవీన్ కుమార్,బంద్యప్ప, ఇందూరు మహేష్, దాసరి నర్సిములు, ఆనంద చారీ,రవి నాయక్‌తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మహిళలు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.





## 24 నుంచి మిలాద్–ఉన్–నబీ వేడుకలు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మైనారిటీ నాయకులు



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** ఈ నెల 24 నుంచి సెప్టెంబరు 5వరకు మిలాద్–ఉన్–నబీ వేడుకలు నిర్వహించనున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ తెలిపారు. శుక్రవారం స్థానిక జామే మస్జీద్‌లో మత పెద్దలు హాఫీజ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో మొహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ నెల 24 నుంచి సెప్టెంబరు 5 వరకు పట్టణంలోని మస్జీద్‌లలో ప్రవక్త జీవిత చరిత్ర గురించి మత పెద్దలు వివరించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మస్జీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ షేక్ ఆదిల్, షేక్ రుమాన్, షేక్ సాబెర్, నాసిర్, వాహీద్ ఖాద్రీ, ఆసిఫ్‌ఖాన్, అబ్దుల్ హక్ అజ్మీర్, ఫేరోజ్‌ఖాన్, ఎండీ. వికారుద్దీన్, ఎండీ.రహీం, రహమత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల అర్థిక సహాయం

- సమాజ సేవకులు ఆశన్నా గౌడ్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః** దోమ మండల పరిధిలో ని ఐనాపూర్ గ్రామంలో ప్యాట అంజిలమ్మ అనరోగ్యంతో మృతి చెందడంతో మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమితము అర్థిక సహాయము అందించిన సమాజ సేవకులు ఆషాన్నా గౌడ్. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, పొట్ట అంజిలయ్య, నల్ల నర్సిములు, మేకల శ్రీను, ప్యాట మైబు, రహీమ్ గుడ్ల రాములు, ఎర్ర రాములు, నర్సపోల్లఅంజిలయ్య,తదితరులు పాలగొన్నారు.

## మండల స్థాయి ఆటపోటీలను ప్రారంభించిన మర్పల్లి మండల ఎంఇఓ అంజయ్య



**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు22):** మర్పల్లి తాలుకా స్తాయి మర్పల్లి ,మోమిన్‌పేట్,బంట్వారం మండలాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులకు ఆట పోటీలను జిల్లా ప్రత్యేక అధికారి మర్పల్లి మండల ఎంఇఓ అంజయ్య ప్రారభించినట్లు ఆయన ఓ ప్రకటనలోతెలిపారు.ఆయా మండలాలకు చెందిన పాఠవాలల విద్యార్థిని,విద్యార్థులు ఆటపోటీలలో పాల్గోన్నట్లు ఆయన తెలిపారు.ఆటలు ఆడడం వలన శరీర ధారుడ్యం, మానసికొల్లాసం, చురుకు తనం కలిగి విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు వెల్తారని ఆయన తెలిపారు. గతంలో స్మార్ట్‌ఫోన్లు రాక ముందు ప్రతి వ్యక్థి సాయంత్ర వేళ యువతతో పసాటు పెద్దవారు సైతం వారి కి తోచిన ఆటలను ఆడుతూ ఆరోగ్యంగా ఉండేవారనీ కబడి,వాలీబాల్,ఫుట్‌బాల్, కోకో, బ్యాట్‌మెంటన్ వంటి ఆటలు ఆడుతూ ప్రతి వ్యక్తి ఉత్తేజవంతంగా ఉండేవారనీ నేడు ప్రతి యువకుడు సైతం స్మార్మ్‌ఫోనుకు అలవాటు పడి ఎండుటాకువలేశరీర సత్తువలేక 20లో 60 లా మారుతున్నారనీ ప్రతి వారు ఇప్పటికైనా గ్రంచి సాయంత్రం ఓగంట పాటు క్రీడలకు సమయం కేటాయించాలనీ ఆయన తెలిపారు.అవసరమైతే క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయడానికి తను చకృషి చేస్తాననీ ఆయన తెలిపారు.పెద్దవారు కనీసం శటిల్ ఆటపైనా నైనా దృష్టి మళ్ళిస్తే దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కొంత ఆరోగ్యంగా ఉంటామనీ ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో ఆయా మండలాల పిఇటి టీచర్లు విద్యార్థులు,ఉపాద్యాలుపాల్గోన్నారు.

# వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం....

### సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వెల్లడి

**తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):**తాండూరు పట్టణంలో వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. తాండూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు. తదితరులతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా ఘనంగా వినాయక చవితి పండుగను జరుపుకుందాం అని అన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి అని అన్నారు.ముఖ్యంగా మున్సిపల్, పోలీస్. ఆర్‌అండ్‌బి. శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో



తాండూరు డిఎస్పి బాల కృష్ణ రెడ్డి, టౌన్ సీఐ సంతోష్ కుమార్. కమిషనర్ యాదగిరి, హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యావిధానం భేష్









అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ ( ఆగస్టు-22) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యావిధానం భేషుగ్గా ఉందని గుజరాత్ విద్యాధికారుల బృందం కితాబు ఇచ్చింది. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో అములు అవుతున్న ప్రభుత్వ విధ్యావిధానాన్ని పరిశీలించడానికి గుజరాజ్ రాష్ట్రం విధ్యాధికారులు శుక్రవారం మజీద్‌పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో భేటి అయ్యారు. పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు నిర్వహిస్తున్న విద్యాభోదనను వారు అడిగి తెలుకున్నారు. అనంతరం విద్యాధికారుల బృంద అధికారులు మాట్లాడుతూ మజీద్‌పూర్ పాఠశాలలో అమలు అవుతున్న విద్యావిధానాన్ని ఆదర్శంగా తీసుకొని తమ రాష్ట్రంలో అమలు చేస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి ఇంటికి వంద బడికి చందా అనే

## గుజరాత్ విద్యాధికారుల కితాబు

కార్యక్రమం చాలా అద్భుతంగా ఉందని వారు ప్రశంశించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను డిజిటలైజేషన్ చేయడం కోసం గ్రామస్తుల సహకారం తీసుకోవడం తమను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. గుజరాత్ విద్యార్థులు మాట్లాడుతూ తాము సందర్శించిన పాఠశాల విద్యావిధానం గుజరాత్‌లో అమలు అవుతున్న విద్యావిధానానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోధన అందిస్తున్న ఉపాధ్యాయుల కృషి అమోఘం అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలకు కమ్యూనిటీ సహకారం చాలా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక భాద్యత, సంస్కృతి, సంప్రదాయాల పై కల్పిస్తున్న అవగాహన విద్యార్థుల్లో కనిపించాయన్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గుజరాత్ నుంచి వచ్చిన విద్యాధికారులు, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పీ.సుశీందర్‌రావు, రాష్ట్ర సీఎంఓ కే జోసఫ్, ఏఎంఓ జయచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంఈఓ జగదీశ్వర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రమేష్, పాఠశాల ప్రధానోపాద్యాయుడు విజయ్‌భాస్కర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మహేష్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్లు తాళ్ల నాతమణి, మహ్మద్ జిలానీ, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేదునూరులో హైమాక్స్ లైట్ల ఏర్పాటు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): గ్రామాలలో వెలుగులు నిండా నికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది. కందుకూరు మండలం నేదునూరులో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్ ప్రత్యేక చొరవతో శుక్రవారం గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద, పాలబూత్ చౌరస్తాలో హైమాక్స్ లైట్లను సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా రాకేష్ గౌడ్ మాట్లాడుతూ..ఏళ్ల తరబడి చీకటిలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వెలుగులు నింపడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధికి పార్టీల కతీతంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గడిగె రాములు గౌడ్, ఎండి సలావుద్దీన్,మహిపాల్‌రెడ్డి, చందురెడ్డి, నీరటి రామచంద్రి, సంజీవరెడ్డి, దర్శన్, నాగరాజు,యువకులు నాగరాజు, లోకేష్ యాదవ్, రాము, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): మండలంలోని కొత్తూరులో శాలిని కంటి ఆసుపత్రి (తుక్కుగూడ) సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శాలిని ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అవసరమైన వారికి ఆపరేషన్స్‌కు, కళ్ల జోడ్లు అందించడానికి సహకరించారు. పేదలకు కంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరంలో సుమారు 100 మంది పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్య, దిలీప్, పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో ప్రారంభమైన పనుల జాతర

## వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన మండల ప్రత్యేకాధికారి, ఇంచార్జ్ ఎంపిడిఓ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న పనుల జాతర కార్యక్రమం శుక్రవారం మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ నర్సిరెడ్డి, మండల ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, ఏపిఓ నర్సింగ్‌లు హాజరై ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధిహామి పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులతో కలిసి వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా అందుగులలో 12లక్షల రూపాయల నిధులతో చేపట్టే అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మండల ప్రత్యేకాధికారి నర్సిరెడ్డి, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, పిఆర్ ఏఇ కృష్ణయ్యలు ఏపిఓ నర్సింగ్, మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, నాయకులతో కలిసి భూమిపూజ చేశారు.అదేవిధంగా అంతంపేటలో ముచ్చర్ల జంగమ్మ అనే మహిళారైతుకు చెందిన ఆవుల షెడ్డు నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామపంచాయతిలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టిన, చేపట్టబోయే పనులకు అధికారులు ప్రారంభోత్సవాలు, భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్కపల్లి మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, అందుగుల మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్, నర్సంపల్లి, ఆర్కపల్లి గ్రామాల పంచాయతి కార్యదర్శులు అరుణజ్యోతి, భానుశ్రీ, కాంగ్రెస్ నాయకులు అందుగుల వెంకటయ్యప్రజాపతి, ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పుల యాదయ్య, సర్దార్‌నాయక్, పోలె జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంగుట్టకాలనీలో బురదగుంటను తలపిస్తున్న అంతర్గత రోడ్డు

- పందులకు ఆవాసంగా మారి దోమలు పెరిగి సీజనల్ వ్యాధుల బెడదతో అల్లాడుతున్న కాలనీవాసులు
- ఇండ్లమధ్య రోడ్డుపై వర్షంనీరు నిల్వతో రాకపోకలకు ఇబ్బందుల్లో చిన్నారులు, కాలనీవాసులు
- సమస్య పరిష్కరించాలని విన్నపించినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ధరిచేరకుండ జిల్లా ఉన్నతా, దికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తున్నా ఆమనగల్లు మున్సి పాలిటిలో మాత్రం ఆ ఆదేశాలు బుట్టదా ఖలవుతున్నట్లు కనిసిస్తోంది. ప్రధానంగా ప్రజలకు అంటువ్యాధులు ధరిచేరకుండ దోమలు వ్యాప్తిచెందకుండ చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులు గతకొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆమనగల్లు మున్సిపాలిటి 6వ వార్డు గుర్రంగుట్టకాలనీలో ఇండ్లమధ్య అంతర్గతరోడ్డుపై వర్షపునీరు నిలిచి పూర్తిగా బురదగుంటను తలపించేలా మారినప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడమే ఇందుకు నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు. గుర్రంగుట్టకాలనీలో గత యేడాదిన్నర కిందట నిర్మించిన సిసి రోడ్డు ఎత్తులో ఉండడంతో వర్షంనీరు దిగువకు పారుదల లేక అంతర్గతరోడ్డుపై నిలిచి కుంటలా మారింది. దీంతో పందులు స్వైరవిహారం చేస్తుండగా దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధుల భయంతో పాటు రాత్రిపూట ఇండ్లలో ఉండలేక పోతున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. అంతర్గతరోడ్డుపై కనీసం మొర్రంమట్టిని పోయించి తమ సమస్యను పరిష్కరించాలని గత 5రోజులు కిందట కాలనీవాసులు ఆమనగల్లు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేయగా ఒక్కరిద్దరు సిబ్బంది వచ్చి బురదగుంటలా మారిన రోడ్డును చూసివెళ్ళారే తప్ప అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి గుర్రంగుట్టకాలనీలో ఇండ్లమధ్య వర్షంనీరు నిల్వకుండ పకడ్బందీ చర్యలు చేపట్టేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేకచొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.



# వర్తక వ్యాపార సంస్థల బంద్ విజయవంతం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22):తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు వర్తక,వాణిజ్య,వ్యాపార సంస్థల బంద్ విజయవంతం అయింది. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో వ్యాపారస్తులు మార్వాడి గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సభ్యులు గుండ్ర అనిల్‌రెడ్డి, సురసాని భూమిరెడ్డి, సురసాని లక్ష్మారెడ్డి, టంకరి రాజు, కాసాజు ప్రశాంత్ చారీ, ఎల్మటి ఇంద్రసేనారెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, సాద నాగేశ్వర్‌రెడ్డి, సామ ప్రకాష్ రెడ్డి, పులి సత్తయ్య,దేవిరెడ్డి రాకేష్ రెడ్డి, ఎగిరిశెట్టి నరేష్, చెన్నయ్య,శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : మోతె వెంకట్ రెడ్డి

- లేదంటే ఆందోళన తప్పదు
- టీయూడబ్ల్యూజే

**జిల్లా విస్తృత కార్యవర్గం**




**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే తప్పనిసరిగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కీసర మండల కేంద్రంలోని పడిగెశీల ఫంక్షన్ హాల్లో టీయూడబ్ల్యూజే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు అవుతున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకపోవడం విచారకరమన్నారు. తక్షణమే జర్నలిస్టుల ఆరోగ్య కార్డులను పునరుద్ధరించి, అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రిడిటేషన్ నియమ నిబంధనలను వెంటనే విడుదల చేసి, కొత్త కార్డులను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ, జిల్లాలో మన సంఘం బలోపేతంగా ఉందని రాష్ట్ర కమిటీ అభినందించిందని తెలిపారు. మండల, నియోజకవర్గాల వారీగా సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టి, సెప్టెంబర్ 5లోపు పూర్తిచేసి కొత్త కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. జర్నలిస్టులు ఐక్యతతో ఉండి పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్ రామిరెడ్డి మాట్లాడుతూ, జిల్లా కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను సభ్యులందరూ గౌరవించి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు జిల్లా కమిటీ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు,మేడ్చల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, సభ్యులు పన్నాల బాల్ రెడ్డి, దేశం కృష్ణ గౌడ్, పండుగ రామకృష్ణ, రచ్చ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, విజయ్, గోవింద్, రాజిరెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాలరాజు నాగేంద్ర చారి, ఏ.వి. శ్రీధర్ రావు, దయాకర్ రెడ్డి, రమేష్తో పాటు వివిధ ప్రెస్క్లబ్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# అనంతారం రైతుల భూమి వివాదం

**- సీపీ, డీసీపీ హామీతో రైతుల హర్షం**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం గ్రామంలో రెవెన్యూ భూమి వివాదం రైతులలో తీవ్ర భయాందోళనకు దారి తీసింది. గ్రామ రెవెన్యూ భూమికి చెందిన మల్లేపల్లి నర్సింహులు, హరికృష్ణతో పాటు గ్రామ పెద్దలు ఈ సమస్యను నేరుగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ ను కమిషనరేట్లో శుక్రవారం కలిసి వివరణ ఇచ్చారు.

కమిషనర్ వెంటనే డీసీపీ కోటి రెడ్డిని సమస్యను పరిశీలించమని ఆదేశిస్తూ, రైతులు భయపడవలసిన అవసరం లేదని హామీ ఇచ్చారు. అనంతరం రైతులు డీసీపీని కలవగా, ఆయన చట్టం ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఎవరి హక్కులు హరించబడవని హామీ ఇచ్చారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.రైతులు వెల్లడించిన వివరాల ప్రకారం, వారసత్వ భూములు అనంతారం గ్రామ సర్వే నంబర్లు 94, 97లో ఉన్నాయి. అయితే ఎం. నాగరాజు, లక్ష్మయ్యలు 2020లో DOC.NO. 17/2020 ఆధారంగా సర్వే నంబర్ 94లో మరియు DOC.NO.1324/2022 ఆధారంగా సర్వే నంబర్ 97లలో భూమి విక్రయించినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. వాస్తవానికి Rectification Doc.No. 3084/2001 ప్రకారం వారికి సర్వే నంబర్ 94లో భూమి లేదు.. సర్వే నంబర్ 95లో మాత్రమే ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయినప్పటికీ తప్పుడు పత్రాలతో భూమి ఆక్రమణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు.జూలై 10న నాగరాజు గేటు పగలగొట్టి గోడ కట్టే ప్రయత్నం చేయగా, వెంటనే 100కు ఫోన్ చేసినప్పటికీ, పోలీసుల విచిత్ర ధోరణితో పట్టాదారులపై కాకుండా రైతులపైనే ఎఫ్ఐఆర్ నమోదు కావడం వారిని కలవరపరిచింది. మరుసటి రోజు మరో కేసు నమోదు చేసి భూమిలోకి వెళ్ళవద్దని పోలీసులు హెచ్చరించడం రైతుల ఆందోళనకు కారణమైంది. ఈ పరిణామాల మధ్య సీపీ, డీసీపీ ఇచ్చిన హామీతో రైతులు నూతన ధైర్యం పొందారు. చట్టం ప్రకారం తమ హక్కులు కాపాడబడతాయన్న నమ్మకం ఏర్పడిందని, ఇకపై భయపడక కృతనిశ్చయంతో నిలబడతామని రైతులు మీడియాతో స్పష్టం చేశారు.

# పాంబండ ఆలయంలో నాగుపాము దర్శనం



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నాగుపాము దర్శనమిచ్చింది. శ్రావణమాస శుక్రవారం నాగుపాము దర్శనమివ్వడాన్ని అదృష్టంగా భావించి భక్తులు భక్తితో పూజలు చేశారు. కొద్దిసేపు తర్వాత ఆలయ సిబ్బంది పామును అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా అరుదుగా జరుగుతాయని భక్తులు తెలిపారు.

## తాండూరులో రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి....

**పలువురితో కలిసి దర్శించుకున్న బుయ్యని**



అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుయ్యని.

**తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుక్రవారం నాడు తాండూరు టౌన్లోని గంజ్లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, టెంపుల్ చైర్మన్, పార్టీ నేతలతో కలిసి ఆయన వేడుకల్లో భాగంగా అమ్మ టెంపుల్కు వెళ్లి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, భద్రప్ప టెంపుల్ చైర్మన్ పటేల్ కిరణ్తో పాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన నిత్యానంద్కు కాంగ్రెస్ పార్టీ నాయకుల సత్కారం



కమిషనర్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) :** మున్సిపాలిటీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ నూతన కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన నిత్యానంద్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, ఇతర నాయకులతో కలిసి కమిషనర్ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, నాయకులు యూసుఫ్, అంజన్ గౌడ్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్రి హేమంత్, మల్లికార్జున్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, పోలగోని సహదేవ్ గౌడ్, సగ్గు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ గేటు నుండి చెల్లాపూర్ మీదుగా కోస్గి వరకు డబల్ రోడ్డు నిర్మించాలి

- ఎమ్మెల్యేకు రామ్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన పిఎస్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్



వినతి పత్రం అందిస్తున్న రాఘవేందర్ గౌడ్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి పరిగి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి పిఎస్పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఘనపూర్ గేట్ నుండి పెద్దవర్వల్ చిన్న వార్వల్ నుండి రాకపోకలు ప్రయాణికులు 24 గంటలు ప్రయాణిస్తున్నారు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బీటీ రోడ్డు వెయ్యాలి అదేవిధంగా ఘనపూర్ గేటు నుండి చెల్లాపూర్ మీదుగా గుండాల దాదాపూర్ నుండి కోస్గి వరకు దాంబర్ రోడ్డు డబల్ రోడ్డు వేయాలని వచ్చే నిధులు నుంచి ఈ రోడ్డుకు సాంక్షన్ చేయాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఈ రోడ్డు వెడల్పు అయితే ప్రయాణం ఈజీగా అవుతారని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, సత్యనారాయణ, వినోద్, వెంకటేష్ పాల్గొన్నారు.

# తాండూరులోని టీజీ బ్యాంక్‌లో జరిగిన, నయా మోసంపై పోలీస్ అదుపులో చీటర్స్...

- బ్యాంక్‌నే దగా చేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి
- నఖిలీ బాండ్లతో ఎఫ్‌డిలు డ్రా చేసిన ప్రబుద్ధుడు
- మోసగాళ్ల గుట్టు రట్టు చేస్తాం
- తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి వెల్లడి




**తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** తాండూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వెనుక ప్రాంతంలో సాయిపూర్ రోడ్ మార్గంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో న యా మోసానికి పాల్పడిన పలువురిని అదుపులో కి తీసుకొని పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు తాండూరు డి ఎస్‌పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు డిఎస్‌పి కార్యాలయంలో మీడియా తో మాట్లాడారు. ఆ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు అదే బ్యాంక్ లో గతంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేస్తున్న ప్రేమ్ సింగ్ అనే వ్యక్తి మోసానికి పాల్పడినట్లు, ఆయన కు మరి కొందరు సహకరించినట్లు పిర్యాదు చేశారు అని చెప్పారు. తాండూరు పట్టణానికి చెందిన విశాలాక్షి అనే మహిళల గతంలో దక్కన్ గ్రామీణ బ్యాంక్ ఉన్నప్పుడు ఈ బ్యాంకు లో ఖాతా తెరచి, ఆమె పేరు మీదనే ఆరు లక్ష ల నాలుగు వేల రూపాయలు, రెండు వేరు వేరుగా ఫిక్స్ డిపాజిట్ (ఎఫ్‌డి )చేసింది. ఇందులో రెండు లక్షల 84వేలు ఒక్కటి, మూడు లక్షల 15వేలు ఒక్కటి చేసింది. ఆమె ఆరు రోజుల క్రితం వాటిని రీని వాల్ చేసుకోవడానికి బ్యాంకు కు వస్తే అసలు గుట్టు బయట పడింది. ఆమె తెచ్చిన ఒరిజినల్ ఎఫ్ డి లను మేనేజర్ సిస్టమ్ లో చెక్ చేయగా నకిలీ బండ్లతో డబ్బులు డ్రా ఐనట్లు తెలింది సేమ్ ఎఫ్ డి నెంబర్స్ పెట్టి, నకిలీ బండ్లతో ఇతరుల పేరుకు ట్రాన్సుర్ చేసి డ్రా చేసినట్లు తెలింది. ఇందుకు కారణం గతంలో ఈ బ్యాంకులో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్న ప్రేమ్ సింగ్ అనిబ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు పిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేసినట్లు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో పూర్తి విచారణ చేసున్నామని, మరి కొందరు కూడా బయట పడే అవకాశం ఉంది అని అన్నారు.. ఇదిలా ఉండగా గతంలో కూడా తాండూరులోని సీసీఐ రోడ్ మార్గంలో దక్కన్ గ్రామీణ బ్యాంకుగా కొనసాగినప్పుడు కూడా ఐదు కోట్ల రూపాయల కుంబకోణం జరిగింది కొందరు బ్యాంకు సిబ్బంది, బయట బ్రోకర్స్‌తో కలిసి వందలాది మంది రైతుల పేర్ల మీద క్రాఫ్ లోన్స్ తీసుకున్నారు.. అప్పట్లో పెద్దేముల్ మండలం లోని పద కొండు గ్రామాల రైతులకు రుణ మాఫీ కాకపోవడం తో అసలు గుట్టు బయట పడడం తో కొందరు బ్యాంకు అధికారులు సస్పెండ్ కావడం, బ్రోకర్స్‌పైన కేసులు కూడా నమోదు కావడం జరిగింది. గతంలో పెద్దేముల్ మండలం అత్కూర్ తండా కు చెందిన కొందరు బ్రోకర్స్ బ్యాంకు ను మోసం చేశారు.. ఇప్పుడు కూడా అదే తండాకు చెందిన ప్రేమ్ సింగ్ మోసం చేయడంతో ఈ ప్రాంతంలో ఇదే చర్చ జరిగుతుంది.

# రాష్ట్ర రాజధానిలో 25 జరిగేసత్యా గ్రహ దీక్షను సక్సెస్ చేద్దాం...

- ఆర్.కృష్ణయ్యకు మద్దతుగా ఉందాం
- రండి కదలి రండి రాజ్యాధికాన్ని సాధిద్దాం
- బీసీ నేత రాజ్ కుమార్ వెల్లడి

**తాండూరు,మేజర్ న్యూస్ (ఆగస్టు 22):**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్దా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు బీసీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజ కవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పిలుపుని చ్చారు. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరసపూర్వకంగా చర్చలు జరపాలన్నా రు,42 శాతం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తన పూర్తి అధికారాలు ఉపయోగించుకోకుండా కేంద్రంపై నెట్టి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుందని రిజర్వేషన్లు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాం గం కల్పించిందని అన్ని పార్టీల మద్దతుతో రిజర్వేష న్లు అమలు చేసే మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం చూడాలని అన్నారు. గత 50 ఏళ్లుగా ఆర్ కృష్ణయ్య నేతృతంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు రాజీల ేని పోరాటం చేస్తున్నారని, ఆర్.కృష్ణయ్య ఉద్యమాల ద్వారా నేడు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లు, గురుకుల పాఠశాలలు, విద్యార్థుల ఫీజు రీఎంబ ర్స్మెంట్, స్కాలర్షిప్లో పెంపు, విద్యార్థులకు సన్న బియ్యం ఇలా అనేకం సాధించామని ఇప్పుడు తెలం గాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కొరకు ఆర్.కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు అన్ని కుల సంఘాల నాయకులు బీసీ యువకులు మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.



బీసి నేత రాజ్ కుమార్.

# ప్రతి ఇంటికి ఇంకుడుగుంతలు నిర్మించుకొని నీటిపొదుపుకు కృషిచేయాలి

– నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్

**నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22):** ప్రజలంతా ఇంటింటికి విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటిపొదుపుకు కృషిచేయాలని నందిగామ మండల తహసీల్దార్ రాజేశ్వర్ కోరారు. నీటి పొదుపు ద్వారానే భావితరాల మనుగడ ఆధారపడి వుందని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్ గ్రామంలో రెండో విడత పనుల జాతర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్ పాల్గొని ఇంకుడుగుంతల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పొదుపు కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా భూగర్భజలాలు పెరిగి భావితరాలకు నీటి సమస్యలు ఉత్పన్నం కావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యద




ర్శి వీణ,అంగన్‌వాడీ కార్యకర్తలు శివలీల, లత, మంజుల, ఎలికట్టె కృష్ణయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ మర్రెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ధరూర్ సతీష్, కావలి భీమయ్య, ఎర్రోళ్ల ప్రవీణ్, మల్లాపురం శంకర్, మంచనపల్లి అంజం గౌడ్, మంకాల శ్రీశైలం, ఆవుల శివ, గునుగుర్తి రాజశేఖర్, బైండ్ల అర్జున్, పోచయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యం

–ఎమ్మెల్యే కాలె యాదయ్య



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) :**
గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని హస్తేపూర్ గ్రామంలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పనుల జాతరలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మేన్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బేగరి రాములు, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, జహంగీర్, నాయకులు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎర్ర గోపాల్, రాజవర్ధన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పనుల జాతరను ప్రారంభించిన ఎంపీడీవో శైలజరెడ్డి



తుమ్మలూర్‌లో పౌల్ట్రీ ఫార్మ్‌ను ప్రారంభించిన ఎంపీడీవో శైలజరెడ్డి

**మహేశ్వరం,మేజర్‌న్యూస్ (అగస్టు 22):** పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృధి శాఖ అద్వర్యంలో శుక్రవారం నుండి పల్లెల్లో పనుల జాతర కార్యక్రమములో భాగంగా తుమ్మలూరు గ్రామపంచాయతిలో జరిగిన గ్రామసభ నిర్వహిం చారు. పల్లెల్లో పనుల జాతరలో భాగంగా ఘటగాళ్ల వెంకటమ్మ పౌల్ట్రీ ఫార్మ్ మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మహేశ్వరం గ్రామపంచాయతిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలుర ) కమ్మునిటీ సోక్ పీట్‌కు శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీవో ఎన్ రవీందర్ రెడ్డి, ఉపాధి హామి ఈసి ఆదిత్యరాజ్, సిసి యాదయ్య, తుమ్మలూరు పంచాయతి కార్యదర్శి అలవేలు ,మహేశ్వరం పంచాయతి కార్యదర్శి సుజాత, ఉపాధి హామి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డికి భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం...



**వికారాబాద్ జిల్లా, ప్రతినిధి మేజర్ న్యూస్ (ఆగస్టు 22):**
జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి చేసిన విశేష సేవలకు గాను భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం లభించింది. భారత నౌకాదళ ఉప అధిపతి, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎస్పి కె. నారాయణ రెడ్డి విధి నిర్వహణలో చూపించిన అంకితభావం, నిబద్ధత, మరియు వృత్తి నైపుణ్యానికి ఈ ప్రశంస లభించింది. ఈ గౌరవం పొందడం పట్ల కె. నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కూడ పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాక్షరభారతి శిక్షణా కార్యక్రమం

- ఉల్లాస్ యాప్‌లో నిరక్షరాస్యుల నమోదు
- జిల్లా 33వ స్థానంలో.. ● అధికారులు అప్రమత్తం
- మహిళా సంఘాలే అక్షరాస్యత పెంపుకు

**మూలస్థంభం : అదనపు కలెక్టర్ రాధికా గుప్త**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** నవభారత సాక్షరభారతి కార్యక్రమం భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో శిక్షణా సమావేశం జరిగింది. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, ముసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం పరిధిలోని ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్లు, ఆర్పీలు కలిపి 350 మంది ప్రతినిధులకు ఉల్లాస్ యాప్‌లో నిరక్షరాస్యుల నమోదు విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ రాధికా గుప్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో రెండు సెషన్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ముందుకు వచ్చి బాధ్యత తీసుకుంటే అక్షరాస్యత పెంపు సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. చదువుకు వయస్సు అడ్డంకి కాదని, మహిళా సంఘాలు తమ పరిసరాల్లో నిరక్షరాస్యులను చదివించడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. డీఆర్డీవో సాంబశివరావు మాట్లాడుతూ, మహిళాశక్తి అనంతమైనదని, తలచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని ప్రేరణిచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ, ఉల్లాస్ యాప్‌లో ఇప్పటివరకు 41,867 లక్ష్యానికి గాను 21,263 నమోదు మాత్రమే జరిగిందని, రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా చివరి స్థానంలో (33వ స్థానం) ఉందని గుర్తుచేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అక్షరాస్యత పెంపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టాస్ డీసీ సత్యనారాయణ, ఉల్లాస్ ప్రాజెక్ట్ అధికారి అనిత మాట్లాడుతూ వాలంటీర్లు ఒక్కో నిరక్షరాస్యుని యాప్‌లో నమోదు చేస్తే 2/- చొప్పున ట్రాన్స్ఫర్ అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో 8 జీహెచ్ఎంసీ సర్కిళ్ల నుండి 512 మంది ప్రతినిధులు – ఎస్‌ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పీవో రాజశేఖర్, పీవో ఇంద్రసేన, పీవో మల్లికార్జున్, పీవో బలరాం, పీవో దామోదర్, యంఆర్పీలు, డీఆర్పీ అశోక్, విక్రాంత్ రెడ్డి, కైలాష్, శ్రీనివాస్, శారీరేఖ, శ్రవణ్, రమేష్, నరసింహ, శివకుమార్, రాజారావు, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.



# గణపతి మండపాలకు అనుమతులు తప్పనిసరి

- కోట్ పల్లి ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** మండల కేంద్రంలో, ఆయా గ్రామాలలో గణపతి మండపాల నిర్వాహకులు ఏర్పాటుకు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్ఐ శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గణపతి మండపాలు ఆన్ లైన్లో https://policeportal.tspolice.gov.in/index.htm దరఖాస్తు చేసుకోవాలని, విద్యుత్ అధికారుల అనుమతి తప్పనిసరి, డీజేలకు అనుమతి లేదు, రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మైక్ లు వాడొద్దని, నిఘా పరికరాలు, పాయింట్ బుక్ ఏర్పాటు చేయాలి. కమిటీ సభ్యులు పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి, అనుమానాస్పద వ్యక్తులు కదలికలు ఉంటే పోలీసులకు వెంటనే తెలియజేయాలని అన్నారు. నిమజ్జనం కోసం ప్రభుత్వం, గ్రామపంచాయతీ, పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే ఉపయోగించాలి. పోలీస్ స్టేషన్లో ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ శైలజ అన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో

# సైబర్ నేరాలపై అవగాహన

- 200 మంది విద్యార్థులకు సూచనలు



**కీసర, మేజర్ న్యూస్,(ఆగస్టు 22):** రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిరోధక చర్యలు మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించబడింది. ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై వెంకటేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణా బీసీ సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం బాలుర వసతి గృహం, బోగారంలో జరిగింది. మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసులు విద్యార్థులకు ప్రస్తుతం విస్తరిస్తున్న సైబర్ నేరాల తీరుతెన్నులు, వాటి వల్ల కలిగే ప్రమాదాలు, నివారణ చర్యలు, జాగ్రత్తలు మరియు బాధితులైన పక్షంలో తక్షణం పోలీసులను సంప్రదించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితంపై చూపే ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు వివరించి, వాటిని పూర్తిగా దూరం చేసుకోవాలని సూచించారు.

# మల్కాజిగిరి పీఎచ్‌సీలో ఆధునిక దంత వైద్యం

- ఉచిత సేవలకు ప్రజల ఆదరణ
- డిఎం హెచ్ఓ డా.సి.ఉమా గౌరి



దంత శస్త్ర చికిత్స చేస్తున్న డా.వినోద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** ప్రభుత్వ ఆరోగ్యరంగంలో మరొక చారిత్రాత్మక ముందడుగు మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేసింది. అధునాతన దంత సంరక్షణ విభాగంలో డెంటల్ సర్జన్ డాక్టర్ పోటు వినోద్ నైపుణ్యంతో 41 ఏళ్ల మహిళకు అరుదైన, క్లిష్టమైన చికిత్స విజయవంతమైంది. కుళ్లిపోయిన 14 దంతాలకు రూట్ కెనాల్ చేసి, మొత్తం 28 దంతాలను మెటల్ సెరామిక్ ఫిక్స్డ్ క్రౌన్లతో ప్రతిస్థాపించడం ద్వారా రోగికి శాశ్వత పరిష్కారం లభించింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. ఉమ గౌరి మాట్లాడుతూ – "ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నడూ లేని స్థాయిలో అధునాతన దంత సేవలు మల్కాజిగిరి పీహెచ్‌సీలో అందుబాటులోకి రావడం ప్రజలకు వరప్రసాదం. ఇది ప్రభుత్వ కృతనిశ్చయానికి ప్రతిబింబం. జిల్లా ప్రజలందరూ ఈ ఉచిత సేవలను వినియోగించుకోవాలి" అని అన్నారు.

డాక్టర్ వినోద్ కృషిని ఆమె అభినందిస్తూ – "ఇలాంటి వైద్యులు ప్రభుత్వ రంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తున్నారు" అని ప్రశంసించారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.సి ఉమా గౌరి

# విద్యార్థులు చదువుతో పాటు దేశవాళీ క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ● కుల్కచర్లలో 69వ జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడలు ప్రారంభం ● టిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు చేయూత




**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి అండర్ 14, అండర్ 17 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో మంచి పట్టు సాధించి ప్రపంచ వేదికగా జరుగుతున్న ఒలంపిక్స్‌లో మంచి పతకాలు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దారిఢ్యం కలిగి ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు కూడా లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న టిఆర్ఎస్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, విఠల్ నాయక్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, బచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య, ఎల్లయ్య, భరత్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, మెత్కూరు వెంకటేష్, స్థానిక నాయకులు భాను, మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు ఖాజా, ప్రవీణ్, కేశవులు, పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కామిడి

# మధుసూదన్ రెడ్డికి ఘన నివాళులు



మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కామిడి మధుసూదన్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా మూడు చింతలపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం పలువురు నాయకులు, గ్రామ ప్రజలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ వంగపంటారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఎంపీటీసీ పారు పల్లి నాగరాజు, నాయకులు వంగా లక్ష్మారెడ్డి, వనందాస్ మురళి గౌడ్, గంగిశెట్టి గణేష్ గుప్తా, వేణుగోపాల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

▶▶ ఇర్విన్‌లోని ఆధీకృత డీలర్‌షాపుల్లో యూరియా నిల్వలు పరిశీలించిన ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు

▶▶ క్వాలిటి సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్‌లో భాగంగా సాగుచేసిన వరిపంటలను పరిశీలించిన అధికారులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): ఆధీకృత డీలర్లు యూరియాను రైతులకు ప్రభుత్వం నిర్ధేశించిన రేట్లకంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని ఆమనగల్లు ఏడిఏ శోభారాణి హెచ్చరించారు. రైతుల సహ్వాతి లేకుండా యూరియాతో పాటు ఇతర ఎలాంటి పురుగుమందులు, ఎరువులు అంటగట్టవద్దని ఆమె సూచించారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా అనుమతిపొందిన ఆధీకృత డీలర్ షాపులను శుక్రవారం మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారితో కలిసి ఆమనగల్లు ఏడిఏ శోభారాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లో యూరియా నిల్వలు పరిశీలించి యూరియాను అధికధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామ శివారులో క్వాలిటి సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్ కార్యక్రమంలో భాగంగా సాగుచేసిన వరిపంటను ఏఇఓలు, రైతులతో కలిసి వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. అదేవిధంగా పత్తిపంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.అనంతరం మండల పరిధిలోని వివిధ వ్యవసాయ క్లస్టర్ల ఏఇఓలతో ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు సమీక్షా నిర్వహించారు. ఈ కారక్రమంలో ఆయా క్లస్టర్ల ఏఇఓలు రాజేష్‌నాయక్, ప్రియాంక, రైతులు, ఆధీకృత డీలర్లు పాల్గొన్నారు.

# రామోజీ ఫిల్మ్ సిటీ ఆక్రమణలను అడ్డుకొని చెరువులను కాపాడాలి

▶▶ సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ▶▶ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సీపీఎం నాయకుల ఫిర్యాదు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగుస్టు-22) : రామోజీఫిల్మ్‌సిటీ యాజమాన్యం ఆక్రమణలను అడ్డుకొని కబ్జాకు గురైన చెరువులను కాపాడాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ వేముల కత్వా, ఇందిరాసాగర్, పటేల్‌కుంట చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారన్నారు. వేముల కత్వాను ఆక్రమించి ఎఫ్‌టిఎల్ పరిధిలో భారీ గోడ నిర్మాణం చేశారన్నారు. అలాగే పటేల్‌కుంట బఫర్‌లో యధేశ్చగా రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. సర్వే నెంబర్ 307లో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో 20 ఎకరాలు ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ పేరుతో నమోదై ఉందన్నారు. అదేవిధంగా సర్వే నెంబర్ 301లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 6 ఎకరాల భూమిని ఆక్రమించి కోర్డు ఆర్డర్‌తో భయభ్రాంతులకు గురిచేస్తు ఫిల్మ్‌సిటీ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 251లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందన్నారు. చెరువులు కబ్జాకు గురైతున్నాయని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోని అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరామమన్నారు. అనాజ్‌పూర్ గ్రామంతో పాటు దిగువన ఉన్న సుమారు 10 గ్రామాలకు సాగు, తాగునీరు అందించే ఈ చెరువులను కబ్జాచేసిన కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరువులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా, నాయకులు వరకాల ముత్యాలు, మహేష్, బాల్‌రాజ్, కావాలి రాములు, మల్లయ్య, ఇంజమూర్ రవి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న వారి ఇండ్లను తొలగించవద్దు



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ జలాశయం ఆయకట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న వడ్డెర బస్తి నివాసితుల ఇండ్లను తొలగిం చేందుకు హైడ్రా అధికారులు సర్వే నిర్వహించడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. 1921 సం! నిజాం కాలం లో హిమాయత్ సాగర్ చెరువు ఆయకట్ట నిర్మించినప్పుడు. తమ ఇండ్లను భూములను సర్వం కోల్పోయాము అని గ్రామస్తులు అన్నారు. అప్పటి నిజాం ప్రభుత్వం ఆయకట్టు క్రింద ఉన్న భూముల్లో తమను నివసించమని ఇళ్ల స్థలాలతోపాటు వ్యవసాయ భూములను కేటాయించారని గుర్తు చేశారు. కానీ నేడు హైడ్రా అధికారులు వచ్చి సర్వే చేసి తమ ఇండ్లు తొలగించాల్సిందేనని చెబుతున్నారని వాపోయారు. ఆనాడు చెరువులో తమ సర్వం కోల్పోయి నిజాం కాలం నుండి నివసిస్తున్న తమను వెళ్లిపోమంటే ఎక్కడికి పోవాలని అధికారు లను ప్రశ్నిస్తున్నారు? తమ నివాసాలను కాపాడాలని స్థానిక నాయకులకు మొరపెట్టుకోగా. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, హిమాయత్ సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ ముద్దం రాములు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి హిమాయత్ సాగర్ వడ్డెర బస్తి లో నివసిస్తున్న పేదల ఇండ్లను తొలగించవద్దని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం కాలం నుండి హిమాయత్ సాగర్ ఆయకట్టు పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న వారి నివాసాలను తొలగించవద్దన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకొని మూసి సుందరి కరణ పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ సాగర్ గ్రామస్తులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ లలిత పై సస్పెన్షన్ వేటు, కేసు నమోదు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 22)అవినీతి ఆరోప ణలను ఎదుర్కొం టున్న తాహసిల్దార్ లలితను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. భూభారతి లాగిన్ సహా ప్రభుత్వ సిమ్ కార్డును సైతం మార్చినట్లు తెలుస్తోంది ,ఏసీబీ కేసు నమోదు అయిన తర్వాత తాసిల్దార్ లలిత విధులకు హాజరు కావడం నేరమని విషయం తెలిసిన వెంటనే ఆమనగల్లు డిప్యూటీ తహసిల్దార్ వినోద్ కుమార్ ద్వారా సదరు తహసిల్దార్ పై ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శుక్రవారం ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ డిటి ఇచ్చిన ఫిర్యాదు పై తహసిల్దార్ కార్యాలయంలో విచారణ మొదలుపెట్టారు. ఆమె విధులకు హాజరై దస్త్రాలపై సంతకాలు చేసిన కాపీలను, సీసీ కెమెరా వీడియో క్లిప్పింగ్లను ఎస్సై వెంకటేష్ తీసుకువెళ్లినట్లు సమాచారం. ఈ విషయమై ఆమనగల్లో జోరుగా చర్చ మొదలైంది. తహసిల్దార్ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులపై , ప్రజలు పలు అవినీతి ఆరోపణలు చేసి ఏసిబి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు. దీంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : యూఎస్‌పీసీ నేతలు



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) నేతలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ నాయకులు డాక్టర్ జగన్నాథ్, డాక్టర్ ఎండీ అజ్మత్ ఖాన్, తుల్జారాం మాట్లాడుతూ.. యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నేడు ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మేనిఫెస్టోల్లో పొందుపరిచిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచడం లేదన్నారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈవో, నూతన మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి , ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5,571 పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని, డీఎడ్, బీఎడ్ అర్హతలున్న ప్రతి ఎస్టీజీకి పీఎస్ హెచ్‌ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలన్నారు. పండిట్ , పీఈటీ అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జీవో 2,3,9,10లను రద్దు చేసి జీవో 11, 12 ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని , కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , గిరిజన సంక్షేమ , ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర దోహదం : ఎంపీడీవో బాలశంకర్




మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీవో బాలశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నోముల గ్రామంలో రూ. 70 వేలు ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను ఎంపిడివో ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను, ఉపాధి హామీ పనిచేసే వికలాంగ కూలీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్టు గుంతలు , నర్సరీల పెంపకం, జలనిధి కింద చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టవచ్చని తెలిపారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ , ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ రహదారులు తాగునీటి సరఫరా పనులు చేపట్టవచ్చని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలల నిర్మాణం తదితర గ్రామాభివృద్ధికి అవసరమయ్యే పనులు ఈ పనుల జాతరలో చేపట్టేందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుధా, పంచాయతీ కార్యదర్శి సుభద్ర దేవి, ఫీల్డ్ అసిస్టెంట్ రుక్మిణి, కారోబార్ భాస్కర్, వీవోఏ గీతా, పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు బెదిరేది లేదు

**బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): అక్రమ అరెస్టులకు బయపడేది లేదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సేవ్ హైద్రాబాద్‌లో భాంగంగా శాంతియుతంగా నిరసనకు పిలుపు నివ్వడంతో అంజిరెడ్డికి హౌజ్ అరెస్ట్ చేసి పోలీస్టేషన్ తరలించారు. ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ....ఇటీవల కురిసిన వానలకు నగరంలో నాళాలు పొంగడం, రోడ్లు కుంగడం, విద్యుత్ సమస్యలు తలెత్తడం,త్రాగునీరుతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్లడానికి సిద్ధమవగా పోలీసులతో బలవంతంగా ఇంటినుండి అరెస్టులు చేయడం దారుణమన్నారు. ప్రజస్వామ్యంలో సమస్యలపై శాంతియుతంగా పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉందాన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ రాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తే తప్ప ప్రజా సమస్యలపై పరిష్కారం దొరకదని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తుందని అంజిరెడ్డి హెచ్చరించారు.

# సిపియస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః పిఆర్‌టీయుటీయస్ దోమ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో సిపి యస్ మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోమ మండల అధ్యక్షులు ఆర్.కేశవులు మాట్లాడుతూ.... సెప్టెంబర్ 1 ఇందిరా పార్క్ దగ్గర రాష్ట్ర శాఖ తలపెట్టిన సి పి యస్ మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయ సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఒ.పీఏస్ అమలుపరచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2004 తరువాత నియామకం అయ్యిన ఉద్యోగులకు కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం శాపంగా మారిందని గుర్తు చేశారు. సీపీఎస్ అంతంపి ఆర్ టి యు పంతం అనే నినాదంతో శాంతియుతంగా 25 వేల మందితో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. ప్రవీణ్ సింగ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర బాధ్యులు వేణుగోపాల్, వెంకటయ్య, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, స్వాతి, నైమోద్దీన్, రామచంద్ర రెడ్డి, సతీష్ కుమార్, ఎల్లారెడ్డి, ముజీబ్, బుచ్చిబాబు, అనంతయ్య గోపాల్, రాములు, బాలు, సర్దార్, రఘుపతి రెడ్డి, చెన్నయ్య, క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని టేకులకోడ్ తండాలో శుక్రవారం నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఉషశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ తదితరులు అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జైపాల్‌రెడ్డి, ఏపీవో రాములు, ప్రత్యేకాధికారి రవికిరణ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చైతన్యకుమార్, ఎస్టీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవ నిర్వాహణ, నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



శామీర్ పేట పెద్ద చెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న కమిషనర్ జ్యోతి, సీఐ శ్రీనాథ్

శామీర్ పేట,మేజర్ న్యూస్, (ఆగస్టు 22) : నిమజ్జన ఘాట్ వద్ద మౌలిక సదుపాయాలు కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రానివ్వవద్దని తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.,....వినాయక నిమజ్జనాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నిమజ్జనాలను శాంతియుతంగా, ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. చెరువు వద్దకు వెళ్ళి క్రేన్లు, బారికేడ్లు, లైటింగ్, అవసరమైన ఏర్పాట్లను పలుశాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఏ జిల్లా సభ్యుడు జైపాల్ రెడ్డి, సీఐలు శ్రీనాథ్, మధుసూదన్, ఎస్ఐలు శశివర్ధన్ రెడ్డి, ఏఈలు రాజీవ్ కుమార్ సింగ్, రాఘవేంద్ర, మెడికల్ అఫీసర్ విజయనిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు...

### కుల్కచర్ల మండలం బిజెపి నాయకులు




పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని కుల్కచర్ల మండల బిజెపి నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాల దగ్గరికి వస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపు మేరకు హైదరాబాద్‌లో అక్కడి రోడ్ల పరిస్థితి అధ్వానంగా మరియు లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ముట్టడి కార్యక్రమానికి బయలుదేరు తున్న బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నగర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రలింగం, యువ నాయకులు మిద్దె హనుమంతు, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గాదె మల్లేష్, గోపాల్ నాయక్ ఉన్నారు.

## ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ బాధ్యతలు స్వీకరణ

● వార్డు అధికారులతో సమావేశం - సమస్యలపై చర్చ



మేడ్చల్,మేజర్ న్యూస్(ఆగస్టు 22): ఎల్లంపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన స్వామి నాయక్‌ను ఎల్లంపేట మున్సిపల్ వార్డు పరిధిలోని బిల్ కలెక్టర్లు సురేష్, విజయ్, సంతోష్, రవీందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, రాంచందర్, వెంకట్ రెడ్డి, వెంకటేష్‌తో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు ప్రవీణ్ చారి, రాము, రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, శారద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వామి నాయక్ వార్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రాంతంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వార్డు పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ వెంటనే కల్పించాలి

● గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ల బకాయిబడ్డ జీతాలు వెంటనే చెల్లించాలి ● ఎన్.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిఐటియు




శామీర్ పేట, మేజర్ న్యూస్, (ఆగస్టు 22): గ్రామపంచాయతీ మున్సిపల్ సిబ్బందికి బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని మేడ్చల్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ నాయకుడు ఆరోగ్యం ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ కార్మికులకు ఈ.ఎస్.ఐ.,పి. ఎఫ్ వెంటనే ఇవ్వాలని, గ్రామపంచా యతీ మరియు మున్సిపల్ జీతాలు నాలుగు నెలల బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ నాయకులు కృష్ణ, లలిత, లత, మంజుల, లింగయ్య మరియు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో వినాయక నవరాత్రి ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

మేడ్చల్,మేజర్ న్యూస్( ఆగస్టు 22): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల నిర్వహణ, నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, ఫైర్, ఫిషరీస్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరిగేలా చూడాలని సూచించారు. నిమజ్జనం వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తరువాత మేడ్చల్ పెద్ద చెరువును ఆర్డీవో ఉపేందర్ రెడ్డి సందర్శించి, నిమజ్జన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇప్పటికే నిమజ్జన ఏర్పాట్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ భూపాల్, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాశ్, సీఐ సత్యనారాయణతో పాటు అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల కొట్టంకు భూమిపూజ చేసిన ఎంపీడిఓ గ్యామా



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః దోమ మండలపరిధిలో ని మోతుకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రైతు మల్లమ్మ భర్త మల్లయ్య పొలం వద్ద పశువుల కొట్టం పనులకు ఎంపీడీఓ గ్యామాచే భూమి పూజ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె, ఆనంద్, కారుకొండ చంద్రకాంత్,రమేష్, కె. నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను... శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి - సమీక్ష సమావేశంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచన**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండ ఘనంగా జరుపుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ లో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జి ల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని అధికారులంతా
సమన్వయముతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తూ కల్పించాలని, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్త్, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ కు సంబంధించి పోల్స్ అవసరమున్నచోట ఏర్పాటు చేయాలని, లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితర వాటిని తొలిగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ అడిషనల్ డిసిపి కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

**మంత్రిని కలిసి విన్నవించిన ఎమ్మెల్యే**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో రైతుల కోసం కేటాయించిన యూరియాను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలసి విన్నవించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రైతుల కోసం కేటాయించిన యూరియాలో ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో మంజూరు కాలేదని, వెంటనే యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. దీంతో పాటు జిల్లేడ్ చౌదరిగూడ మండంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు ఆవశ్యక తపై మంత్రికి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. నిమోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.

# బాలాపూర్ గణనాథుని దర్శనానికి రండి

**★ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను, మంత్రులను ఆహ్వానించిన అమరేందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుని దర్శనానికి రావాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలునాయక్, చిగురింత పారిజాత, ఎర్ర జైహింద్, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బాల లింగం జంగయ్య, మనోహర్, భాను కుమార్ లతో రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# ట్యాంక్‌బండ్‌పై షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**▶▶ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా డిమాండ్ ▶▶ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘన నివాళి**



జర్నలిస్టు షోయబుల్లాఖాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడ బ్లూజేఎఫ్ నేతలు



మాట్లాడుతున్న టిడబ్ల్యూజేఎఫ్ నేత సీనియర్ జర్నలిస్ట్ కెపి



మాట్లాడుతున్న టిడబ్ల్యూజేఎఫ్ అద్యక్షుడు రాఘవేందర్ గౌడ్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): నిజాంపై అక్షరపోరాటం చేసి తన ప్రాణాలను కోల్పోయి జర్నలిస్టులకు ఆదర్శప్రాయుడిగా నిలిచిన షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపి) డిమాండ్ చేశారు. శుక్రవారం జర్నలిస్టు షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్‌ల ఆధ్వర్యంలో జర్నలిస్టులు పట్టణ ముఖ్య కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా మాట్లాడుతూ నైజాం సర్కారుకు ఏమాత్రం తలొగ్గకుండా కులాలకు, మతాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా జర్నలిస్టు షోయబుల్లాఖాన్ సాగించిన అక్షరపోరాటం నేటి యువ జర్నలిస్టులకు ఆదర్శమన్నారు. అంతటి మహానుబావునికి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. అదేవిదంగా షాద్‌నగర్‌లో విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తే తన స్వంత ఖర్చులతో జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్‌లతో పాటు నాయకులు రంగనాథ్, నర్సింహ్మారెడ్డిలు మాట్లాడుతూ చరిత్రలో గుర్తుంచుకోవలసిన జర్నలిస్టులు కొందరే ఉన్నారని అలాంటి వారిలో షోయబుల్లాఖాన్ ఒకరని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి జర్నలిస్టు ముందకు సాగాలని పిలుపునిచ్చారు. నిజాయితీగా వార్తలు రాయడం , ప్రజా సమస్యలను భహిర్గతం చేయడం ద్వారా సమాజ శ్రేయస్సు జరుగుతుందన్నారు. నిజాంకు హైదరాబాద్ సంస్థానాన్ని బారత యూనియన్‌లో కలపాలని ఏడుగురు ముస్లిం పెద్దలు సూచించడాన్ని తన పత్రికలో ప్రచురించిన షోయబుల్లాఖాన్‌ను అప్పటి నిజాం సర్కార్ తుదముట్టించాలని అనుకుందన్నారు. ఈ క్రమంలోనే రాత్రి ప్రెస్ మూసి వేసి ఇంటికి వెలుతుండగా కోఠి లోని చప్పల్‌బజార్‌లో నిజాం సైన్యం ఆయన రెండు చేతులను నరికి వేసిందన్నారు. రాత్రంతా గాయాలతో కొట్టుమిట్టాడిన జర్నలిస్టు షాయబుల్లాఖాన్ చివరకు ప్రాణం వదిలివేశాడన్నారు. అంతటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం గర్వంగా ఉందని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లక్కాకుల రమేశ్ కుమార్, అప్సర్, సురేశ్, రాకేశ్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, జగన్, మహేశ్, బాలు, రమేశ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ పుట్టినరోజు వేడుకను ఆ సంఘం నాయకులు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు వేముల భరత్, చేవెళ్ల నియోజకవర్గం నాయకులు దారంగుల రామచందర్, జెగ్రీపేటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, సంపంగి సత్తయ్య, దండగుల కృష్ణ, దండవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.మొయినాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 22) :

# బహుముఖ ప్రజ్ఞాశాలి కేపి

▶▶ కేపిమ్యూజిక్ లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంకర్ ▶▶ పాటను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి








ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నప్పటికి బిన్న రంగాలలో సత్తా చాటుతూ జర్నలిస్ట్ కేపి బహుముఖ ప్రజ్ఞాశాలిగా ముందుకు పోతున్నాడని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. శుక్రవారం పట్టణంలోని మొబైల్ అడ్డా సెంటర్‌లో కేపి మ్యూజిక్ లోగోను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించగా, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జర్నలిస్ట్ కేపి నటించిన హీరో కృష్ణ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి తనలో ఉన్న కళను బయటపెట్టాలంతో అందుకు ఎంతో ధైర్యం కావాలన్నారు. ఇలాంటి కళాకారులకు తమ వంతు సహకారం ఎల్లకాలం ఉంటుందన్నారు. భవిష్యత్తులో కళాకారులను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొంది స్తామన్నారు. పాత పాటలను మరోసారి గుర్తుచేస్తూ కేపి నియోజకవర్గ ప్రజలను ఆహ్లాదపరుస్తున్నాడని అన్నారు. కేపి నటించిన పాటను వీక్షిస్తుంటే సినిమమాను చూసినట్టే ఉందన్నారు. కళ మీద ఉన్న ప్రేమతో ఎంతో ఖర్చు చేసి ఇలాంటి పాటల రూపొందించడం అభినందనీయమన్నారు. కళాకారుడికి ఉండవలసిన లక్షణాలన్నీ కేపికి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వెంకట్రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమాని రంగనాథ్, తాండ్ర శ్రవన్ రెడ్డి, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, బాలరాజ్‌గౌడ్, బార్గవ్‌కుమార్ గౌడ్, గిరిజన నేత రఘు నాయక్, ఇబ్రాహిం, సీనియర్ జర్నలిస్టులు ఎల్ మోహన్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, రాఘువేందర్ గౌడ్, లక్కాకుల రమేశ్‌కుమార్, నర్సింహ్మారెడ్డి, సాయి, రాకేశ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మార్వాడీలకు వ్యతిరేకంగా చేపట్టిన బంద్ ప్రశాంతం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 22 ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడీలకు వ్యతిరేకంగా ఓయూ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి మద్దతు ప్రకటించాయి. వర్తక సంఘం ఆధ్వర్యంలో గో బ్యాక్ మార్వాడీ, మార్వాడీ వద్దు లోకల్ ముద్దు, మనప్రాంతం–మన వ్యాపారం అంటూ నినాదాలు చేశారు. .ఈ సందర్భంగా ఆమనగల్లు కిరాణా మర్చంట్ అసోసియేషన్, వర్తక సంఘం, వస్త్ర వ్యాపార సంఘం, స్వర్ణకారుల సంఘం,విశ్వబ్రాహ్మణల తో పాటు వివిధ సంఘాల నాయకులు, బందులో పాల్గొని మాట్లాడుతూ గత కొంతకాలంగా మార్వాడీ దుకాణాల వల్ల స్థానిక వ్యాపార సంస్థలు తీవ్రంగా నష్టపోవడమే కాక, స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడం లేదని వారు వివరించారు. మార్వాడీలు వ్యాపారాలు ప్రారంభించి, వారి కమ్యూనిటీ వారిని నె విధుల్లో నియమించుకోవడంతో, స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడం లేదని వారు ఆరోపించారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో మార్వాడీలు వ్యాపారాలు ప్రారంభించడంతో,స్థానిక వ్యాపారస్తులకు అన్యాయం జరుగుతుందని అదే క్రమంలో జీవనోపాధి కోల్పోతున్నారని, పలువురువ ఆరోపించారు. మా ప్రాంతంలో మేమే వ్యాపారం కొనసాగిస్తామని తెలిపారు. వర్తక సంగం ఆధ్వర్యంలోభవిష్యత్తులో మార్వాడీలకు వ్యతిరేకంగా చేపట్ట బోయే కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు వారు వివరించారు, సంఘం అధ్వర్యంలో చేపట్టిన బందు విజయవంతమైనట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి : మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి

### జల్‌పల్లిలో వాహనాల తనికి చేపట్టిన పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి తెలిపారు. శుక్రవారం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి, జల్ పల్లి పి7 కార్గో రోడ్డులో ఏసీపి జానకి రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘువేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో సరైన ధృవపత్రాలు ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా నడపడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. కార్ డ్రైవింగ్ చేసే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు దారితీస్తాయని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ ఎస్ఐ లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అసంపూర్తి నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేయాలని రిలే నిరాహార దీక్షలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణా పనులను చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ ఎస్ ఎఫ్ ఐ, రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము హాజరై సంఘీభావం తెలిపి ,ఎస్ఎఫ్ఐ నాయకులకు పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. శంకర్ మాట్లాడుతూపట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి భూమి కొనుగోలు చేసి 24ఏండ్లు గడుస్తున్నా భూ సమస్య పరిష్కారం కాకపోవడంతో, పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని వారు ఆరోపించారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు స్వంత జూనియర్ కళాశాలభవనం లేకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి కళాశాల భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టి, నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న పట్టణంలో కళాశాల నిర్మాణం పూర్తయితే, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందుబాటులోకి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆమనగల్లు డివిజన్ కార్యదర్శి శివ, నాయకలు వినోద్, కిరణ్, సిద్దు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలకు నిరుపయోగంగా ఉన్న ఇంటర్నెట్ వైర్లను తొలగించాలి : హరీష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యుత్ స్తంభాలకు నిరుపయోగంగా ఉన్న ఇంటర్నెట్ వైర్లను వెంటనే తొలగించాలని విద్యుత్ శాఖ ఏఈ అమర్ సింగ్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ రాంప్రసాద్ లు.శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు గంధం గూడ హైదర్ షాకోట్ లోని వివిధ ప్రాంతాలలో పర్యటించి. నిరుపయోగంగా ఉన్న ఇంటర్నెట్ వైర్లను తొలగించడంతోపాటు వేలాడుతున్న విద్యుత్ తీగలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ రాంప్రసాద్ లు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రమాదాలకు కారణమవుతున్న వేలాడే విద్యుత్తు తీగల మరమ్మత్తులను. విద్యుత్ స్తంభాలకు నిరుపయోగంగా వున్న ఇంటర్నెట్ కేబుల్స్ గురించి హిమాయత్ సాగర్ ఏఈ అమర్ సింగ్ దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. ఏఈ వెంటనే స్పందించి ఎస్ఎంపి స్కూల్ వద్ద వేలాడుతున్న విద్యుత్ వైర్లకు మరమ్మతులు చేయించారని దీంతోపాటు నిరుపయోగంగా ఉన్న ఇంటర్నెట్ వైర్లను తొలగించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ , లైన్మెన్లు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 22): రోడ్డు విస్తరణలో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని మాడ్గుల రోడ్డుకు ఇరువైపులా ఇండ్లను కూల్చివేస్తున్న అధికారులు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ పూర్తిస్థాయి అనుమతులు పొందాకనే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా పట్టణంలో కొన్నిచోట్ల యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమనగల్లు – మాడ్గుల ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సందబావి నుండి షాద్ నగర్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా 25 ఫీట్ల లోపల ఉన్న ఇండ్లను కూల్చివేసి 50 ఫీట్ల వెడల్పుతో రహదారి విస్తరణ పనులు చేపడుతున్నారు. కాగా స్థానిక పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ, కూరగాయల మార్కెట్ కు వెళ్లే రోడ్డును ఓ వ్యక్తి రోడ్డులో సగభాగం ఆక్రమించి బాల్కనీ నిర్మాణం, ఇంటి నిర్మాణం చేపడుతున్నా అధికారులు ఎందుకు చూసిచూడనట్లు ఉంటున్నారో అర్థం కావడం లేదని, సదరు అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తి తన పలుకుబడి ఉపయోగించి రహదారిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతుండడంతో అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నట్లు స్థానికుల్లో విమర్శలకు తావిస్తుంది . ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం జరుపుతున్న సదరు వ్యక్తిపై మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకొని వెంటనే అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అరెస్ట్...

▶▶ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలపై నిరసన చేసే హక్కు మాకుంది ▶▶ పోలీసుల అత్యుత్సాహం పనికిరాదు : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల ప్రచారం చేస్తుంది ▶▶ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇంతవరకు హైదరాబాద్ లో ఎటువంటి సమస్యలను పరిష్కరించడం లేదు..

▶▶ ప్రజల సమస్యలను పరిష్కరించేంతవరకు బీజేపీ పోరాటం చేస్తూనే ఉంటుంది ▶▶ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 22 ) ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సమస్యలపై నిరసన లో భాగంగా సచివాలయం ముట్టడికి బిజెపి అధిష్టానం పిలుపుమేరకు నిరసన చేసేందుకు వెళ్తున్న మమ్మల్ని నిరంకుశంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు అన్నారు శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చడం లేదని బిజెపి అధిష్టానం పిలుపుమేరకు నిరసనకు వెళు తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ను మొయినబాద్ పోలీసులు అరెస్టు చేశారు ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న హైదరాబాద్ నగరంలో అనేక సమస్యలు ఉన్న వాడిని పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేవలం అబద్ధాల ప్రచారంతో అధికారంలోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టేందుకు బిజెపి అధిష్టానం పిలుపునివ్వగా ఆ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేయడం సరి కాదన్నారు . రెండు రోజుల నుంచి చేవెళ్ల నియోజకవర్గం లో పల్లె పల్లెకు బిజెపి





అనే కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్న సంగతి తెలిసిందే. కాగా సచివాలయానికి వెళ్లేందుకు రాష్ట్ర అధ్యక్షుడు వెళుతుండగా మార్గ మధ్యలో మొయినాబాద్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మొయినాబాద్ పిఎస్ ముందు ఆందోళన చేశారు. మూడు గంటల పాటు స్టేషన్లో ఉంచి విడిచిపెట్టారు

నేటికీ హైదరాబాదులో సమస్యలు అలాగే ఉన్నాయని వాటిని పరిష్కరించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజా భూపాల్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, బొక్క నరసింహ రెడ్డి శ్రీరామ్నగర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి , గున్నాల గోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చౌదరి గూడెం మండల పరిధిలోని గ్రామాలలో పనుల జాతరలు





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు.22): మండల పరిధిలో శుక్రవారం నాడు మండల ఎం పి ఓ. హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో పనుల జాతర కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని గాలి గూడ, పెద్ద ఎలిక్కి చర్ల, చౌదరి గూడెం, ఎల్ క గూ దెం, రావి ర్యల గ్రామాలలో పనుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా భూమి పూజలు చేశారు. ప్రభుత్వ ఆదికారుల హెూదాలో మండల తహసీల్దార్ జగదీశ్వర్, ఎం పి ఓ. హనుమంత్ రెడ్డి, అధికార కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రం పల్లి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజక వర్గ బి సి సెల్ అద్యక్షులు నా ఇనోని పల్లి చంద్రశేఖర్, చౌదరి గూడెం మాజీ ఉప. సర్పంచ్ ఎస్. కే. కాలీల్ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, గాలి గూడ మాజీ సర్పంచ్ యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షుడు వెంకట్ రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందూ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు హాజ అర్ ఆలీ, మాజీ వైస్ ఎం పి పి. చంద్ర బాబు గౌడ్, వీరన్న పెట్ యాదగిరి, కాసులా బాద్ మాజీ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, గాలి గూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, శ్రీనివాస్, బల్వ నతు రెడ్డి, కాసుల బాద్ పాపయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు గోపాల్, లింగం గౌడ్, జంగయ్య, యూసబ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో మర్వాడి గో బ్యాక్ స్వచ్ఛందంగా బాజారు బంద్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:22): మండల కేంద్రము లోని వ్యాపార సంస్థలు శుక్రవారం నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని వ్యాపార సంస్థలు బందు నిర్వ ఇంచారూ. షాద్ నగర్ మెయిన్ రోడ్ లో ఎలా జనాలు కిక్కిరిసి ఉంటారో అలాగే చౌదరి గూడెం మెయిన్ రోడ్ లో అలాగే జనాలు కిక్కిరిసి ఉంటారు. ఈ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు బోసిపోయిన మెయిన్ రోడ్ లా కనిపిస్తుంది. స్థానిక బజారులో మార్వాడి ఆయా షాపుల ఏజమనులు మాత్రం ఎవస్తు వును కొందమంటే ఆ వస్తువు 3. రకమైన సరుకులను అమ్ముతున్నరని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా ఈ రోజు కొందుర్, లాల్ పహాడ్, చౌదరి గూడెం ల లో వ్యాపార సంస్థలు బందు విజయవంతం అవడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవడానికి ప్రజలందరూ సహకరించాలి : మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 22) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రొక్కం సత్తిరెడ్డి కార్డెన్ లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సన్నాహక సమావేశానికి సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవడంలో అధికారులతో పాటు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరని భక్తులకు ఎలాంటి అడ్డంకులు జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. గణేష్ నిమజ్జనం జరిగే చెరువు సమీపంలో క్రేన్ లతో పాటు భక్తులకు అవసరమగు మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, ఆదిబట్ల ఇన్స్పెక్టర్ రవికుమార్, కరెంట్ ఎడిఈ, మున్సిపల్ డి. ఈ బిక్షపతి, ఎస్ఐ లు నోయల్ రాజ్, వెంకటేష్, ట్రాఫిక్ ఎస్ ఐ సాయినాథ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు సామ భీంరెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, పన్నాల మధుసూదన్ రెడ్డి, ఆశీర్వాదం, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావాలు, దైవచింతనలతో మానసిక ప్రశాంతత

▶▶ కడ్తాల్ పోచమ్మ దేవాలయ ఉత్సవకమిటికి మాజీ సర్పంచ్ రూ. 51,116/ల విరాళం అందజేత

▶▶ ఉత్సవకమిటి సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్న్యూస్ (ఆగస్టు 22): ఆధ్యాత్మిక భావాలు, దైవచింతనలు సమాజంలో శాంతి, మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. భక్తిభావాలు పెంపొందించే బోనాల ఉత్సవాలను కడ్తాల్ మండల కేంద్రంలో విజయవంతం చేసిన ఉత్సవకమిటిలు, నాయకులు, భక్తులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శ్రావణమాస చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని శుక్రవారం లక్ష్మినర్సింహ్మారెడ్డి స్థానిక పోచమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి నాయకులు, భక్తులతో కలిసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయ అభివృద్ధి నిమిత్తం ఉత్సవకమిటికి 51వేల116 రూపాయల విరాళాన్ని మాజీ సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు దేవాలయాల అభివృద్ధి, భక్తులకు వసతుల కల్పనలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన బోనాల ఉత్సవ కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అధికారులకు, అనధికారులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్, కమిటీ సభ్యులు చేగూరి రాములు, కందికంటి యాదయ్య గౌడ్, వాంకుడావత్ రాంచందర్ నాయక్, మూడ అశోక్, జల్కం నాగార్జున, బోసు రవి, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు నూతన తహసీల్దార్గా మహ్మాద్ ఫయిమ్ ఖాద్రి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 22): ఆమనగల్లు నూతన తహసీల్ధార్ గా మహ్మాద్ ఫయిమ్ ఖాద్రి బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించిన తహసీల్ధార్ ఓ రైతు నుండి లంచం తీసుకోవడంతో ఇటీవలే ఏసిబి అధికారులకు పట్టుబడిన విషయం విధితమే.. ఆమె స్థానంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ యుఎల్ సి సూపరిండెంటెంట్ గా పనిచేస్తున్న మహ్మాద్ ఫయిమ్ ఖాద్రి ఆమనగల్లు మండల నూతన తహసీల్ధార్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు నూతన తహసీల్ధార్ గా ఫయిమ్ ఖాద్రి ని బదిలీ చేస్తూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు వెలువరించారు.

## భారతదేశ వ్యాప్తంగా భారీ విస్తరణలో భాగంగా 50వ షోరూమ్ ప్రారంభించిన ఒబెన్ ఎలక్ట్రిక్

హైదరాబాద్, మేజర్ న్యూడ్: ఆర్ & డి ఆధారిత స్వదేశీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీ సంస్థ అయిన ఒబెన్ ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో తన 50వ షోరూమ్ మరియు సర్వీస్ సెంటర్ను ప్రారంభించడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశ వ్యాప్తంగా 150 షోరూమ్లు మరియు సర్వీస్ సెంటర్లను దాటాలనే సంస్థ యొక్క ప్రతిష్టాత్మక దృష్టిని ఈ విస్తరణ నొక్కి చెబుతుంది.

# పారుతున్న వెంకిర్యాల వాగు.. నిలిచిపోయిన రాకపోకలు

▶▶ పది రోజులుగా ఆర్టీసీ బస్సులు బంద్ ▶▶ మండల కేంద్రానికి, పాఠశాలలకు రావాలంటే ఆటో ఛార్జీ 50 ▶▶ ఆర కిలోమీటర్ దూరం కోసం 14 కిలోమీటర్లు తిరగాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు22): మండల పరిధిలోని వెంకిర్యాల వాగు పారుతుండడంతో గత పది రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. మండల కేంద్రానికి రావాలంటే దాదపు 15కిలోమీటర్లు తిరిగి రావాల్సివస్తుంది. దీంతో విద్యార్థులు, మండల కేంద్రానికి వివిధ పనులు మీద వచ్చే ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వెంకిర్యాల గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని తంగళ్లపల్లి-వెంకిర్యాల మధ్యన ఉన్న వాగుపై ఉన్న పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణం చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. పాత వంతెనను కూల్చి, కొత్త వంతెన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. కొన్ని నెలల తరువాత వంతెన నిర్మాణం పనులు ఆగిపోయాయి. గత 10 రోజల క్రితం కురిసిన వర్షానికి వాగు ఉధృతి ఎక్కువ కావడంతో తంగళ్లపల్లి-వెంకిర్యాల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉధృతి తగ్గే వరకు ఎవరు వెళ్లవద్దని అధికారులు ఇటు తంగళ్లపల్లి, అటు వెంకిర్యాల వద్ద రోడ్డు మధ్యలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో కొందుర్గు మండల కేంద్రం నుంచి మండల పరిధిలోని వెంకిర్యాల, ఆగిర్యాల, లక్ష్మీదేవిపల్లి, జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని గుంజల్‌పహడ్, జాకారం, ముష్టిపల్లి, ఎదిర, రావిర్యాల, కాస్లాబాద్, కాస్లాబాద్ తాండ ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లాలంటే ఆదనంగా మరో 15 కిలోమీటర్ల దూరం ప్రయాణిచాల్సి వస్తుంది. తంగళ్లపల్లి గ్రామానికి వచ్చిన వారు వెంకిర్యాల వెళ్లాలంటే వాగు దాటితే కేవలం ఆర కిలోమీటర్ దూరం అవుతుంది. కానీ ప్రస్తుతం వాగు పారుతుండడంతో వెంకిర్యాలకు వెళ్లేందుకు గాను తంగళ్లపల్లి నుంచి విశ్వనాథ్‌పూర్, గంగన్నగూడ, రావిర్యాల, కాస్లాబాద్ మీదుగా వెంకిర్యాలకు అదనంగా 15 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో దూరం పెరుగుతుంది.

ఆర్టీసీ బస్సులు బంద్

తంగళ్లపల్లి-వెంకిర్యాల వాగు పారుతుండడంతో, కొందుర్గు మండల కేంద్రం నుంచి తంగళ్లపల్లి, వెంకిర్యాల మీదుగా జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని కాస్లాబాద్ మీదుగా ఎదిర వెళ్లే ఆర్టీసీ బస్సు, మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబ్‌పేట్‌కు వెళ్లే బస్సు, మహబూబ్‌నగర్‌కు వెళ్లే బస్సులు బంద్ అయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లోని విద్యార్థులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మండల పరిధిలోని తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, వెంకిర్యాల, ఆగిర్యాల, లక్ష్మీదేవిపల్లి, కాస్లాబాద్ గ్రామాల విద్యార్థులు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చదువుకునేందుకు వస్తుంటారు. విద్యార్థులతో పాటు మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు, వెంకిర్యాల నుంచి కాస్లాబాద్, రావిర్యాల, గంగన్నగూడ మీదుగా కొందుర్గుకు వస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు బంద్ కావడంతో ఆయా గ్రామాల వారు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. గతంలో వెంకిర్యాల నుంచి మండల కేంద్రమైన కొందుర్గుకు ఆటో ఛార్జీ 20 రూపాయలుండగా, ప్రస్తుతం వెంకిర్యాల నుంచి కొందుర్గుకు రావాలంటే ఛార్జీ 50రూపాయలు అవుతుందని, తాము పాఠశాలకు రావాలంటే రాను, పోను ప్రతి రోజురూపాయలు100 ఖర్చు చేయాల్సి వస్తుందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు 100 ఎకరాల తమ పంట పోలాలు వెంకిర్యాల శివారులో ఉన్నాయని,ప్రస్తుతం వెంకిర్యాల వాగు నుంచి రాకపోకలు నిలిచిపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ గ్రామ రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలాల వద్ద ఉన్న పశువుల కొట్టాలకు వెళ్లి పాలు తీసుకురావాలంటే 15కిలో మీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితితో ఉన్న గర్భిణీలను గానీ, అనారోగ్య సమస్యలు ఉన్న వారిని కొందుర్గు ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా వెంకిర్యాల వాగుకు తాత్కాలిక మరమ్మత్తులు చేసి, రాకపోకలను




పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

### పాలు తేవడానికి ఇబ్బంది అవుతుంది.

**మున్నరు రాములు, పాడి రైతు, విశ్వనాథ్‌పూర్.**



నా పొలం వెంకిర్యాల శివారులో ఉంది. నా పోలానికి వెళ్లి పశువుల నుంచి పాలు తేవాలంటే 15 కిలోమీటర్లు తిరగాల్సి వస్తుంది. పది రోజులుగా ఇబ్బంది అవుతుంది.

### ఎదిర బస్సును తంగళ్లపల్లి నుంచి మళ్లించాలి

**శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్, విశ్వనాథ్‌పూర్.**



ప్రస్తుతం వెంకిర్యాల వాగు పారుతుండడంతో ఎదిర బస్సును తంగళ్లపల్లి నుంచి వయా విశ్వనాథ్‌పూర్ , గంగన్నగూడ, రావిర్యాల, కాస్లాబాద్ మీదుగా మళ్లించి, వెంకిర్యాల వరకు నడిపించాలి. దీనివల్ల విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి.

# పండుగలను ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

★వినాయకచవితి, మిలాన్ ఉన్ నబి పండుగల నేపథ్యంలో కడ్తాల్‌లో పీస్ కమీటి సమావేశం ★ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవకమిటిలు, ప్రజలకు సూచనలు వివరించిన షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): పండుగలను ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిని పోలీసుశాఖ ఉపేక్షించబోదని ఆయన స్పష్టం చేశారు. వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల నేపథ్యంలో శుక్రవారం కడ్తాల్ సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పీస్ కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఉత్సవకమిటిలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఏసిపి మాట్లాడుతూ వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా వినాయక నిమర్జనం చేసేటప్పుడు ఎలాంటి డీజేలకు అనుమతులు ఇవ్వబడవని, ఒకవేళ డీజే ఉపయోగించి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండ ఉత్సవకమిటిలు గణేష్ మండప ఏర్పాటుమొదలు నిమర్జనం వరకు పూర్తి వివరాలను కచ్చితంగా పోలీసులకు నివేదించాలని సూచించారు. బందోబస్తు ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలుసుకోవడానికి ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ ఇన్‌ఫర్మేషన్ అనేది కేవలం మండపానికి సంబంధించిన సమాచారం, నిర్వాహణ కోసం మాత్రమేనని తెలిపారు. ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఏసిపి వివరించారు. గణేష్ మండపాల నిర్వాహకులు కొన్ని నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, ముఖ్యంగా మండపాల ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారి అనుమతులు తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని, మండపాలను ప్రజా రవాణా, అత్యవసర వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సి.ఐ గంగాధర్ , ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, పీస్‌కమిటి సభ్యులు, ఉత్సవకమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర





కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని డీఆర్ డీఓ పీడీ శ్రీలత పేర్కొన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ. 2.24 లక్షలతో చేపట్టిన రైతు చేగూరి బీరయ్య పౌల్ట్రీ షెడ్ ను ఏపీడీ సుభాషిణి, మండల ప్రత్యేక అధికారి సుధారాణి, ఎంపీడీవో సరిత, నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్టు గుంతలు, సేద్యపు బావులు, వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే పొలం బాటలు, కోళ్ల ఫారాలు, నర్సరీల పెంపకం, జలనిధి కింద చెక్ డ్యాములు, ఊట కుంటల నిర్మాణాలు చేపట్టవచ్చని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు,వన మహోత్సవం లో మొక్కలు నాటే కార్యక్రమంలో స్వచ్ఛందగా పాల్గొని,గ్రామాభివృద్ధి కి తన వంతు సహకారం అందించిన రామ చెంద్రా రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఏపీవో రవీందర్ రెడ్డి బీసీ సుకున ఏపీఎం నరేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లిలి నేదునూరు గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి వై. లావణ్య ఆధ్వర్యంలో ఎస్సి బాలుర వసతి గృహం వద్ద 98,300 రూపాయలతో వర్టికల్ సోప్ పీట్ శంకుస్థాపన చేసారు. అలాగే గత సంవత్సరం ఉపాధి హామీ పనులు 100 రోజులు చేసిన ఎగిరిశెట్టి శివయ్యను గ్రామపంచాయతీ వద్ద సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేష్ గౌడ్,టీఏ రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్,సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, అంకగల్ల దర్శన్,యస్సి సెల్ అధ్యక్షులు అంకగల్ల జగన్, యండి అలీం బేగ్,ఎర్ర యాదయ్య, రంగని వెంకటేష్,కన్నయ్యగారి యాదయ్య ఫిల్డ్ అసిస్టెంట్ శేరిగే రాములు,హాస్టల్ సిబ్బంది, కారోబార్ మహేందర్, మధు, గ్రామపంచాయతీ సిబ్బంది ఎగిరిశెట్టి యాదయ్య, యండి ఖలీల్,యాదయ్య,నర్సింహా, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని కందుకూరు లో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సరిత, గ్రామ సెక్రెటరీ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఉపాధి హామీ పని దినాలు ఎక్కువగా చేసినా వారికి ప్రత్యేక అధికారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురసాని ప్రతాపరెడ్డి , గుండ్ర సుధాకర్ రెడ్డి, మోటి రమేష్, ఏఎంసి డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్, పాముల కృష్ణ, కొమ్మ గళ్ళ రవీందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కొత్తూరు గ్రామములో పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసిన వారిని సన్మానించడం గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పొట్టి ఆనంద్, అంగన్వాడీ టీచర్లు గోవిందమ్మ, దీప, నాయకులు శేఖర్, యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, మహిళా సంఘం ప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీఎంను కోరా...

● అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో కోర్సులు ప్రారంభం ● తెలంగాణ రాష్ట్రంలో 66 సెంటర్‌లు ఏర్పాటు ● మిడీయ సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ మండల ఇందూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 22)ః** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డిని కోరినట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి పెర్కోన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని పలు గ్రామాలల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ది పనులకు శంకుస్థానలు చేసిన అనంతరం ఇందూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మిడీయా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరులో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే సంక్షేమని గుర్తు చేశారు. తాండూరు నియోజక వర్గంలో టాటా కన్సల్టెన్సి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 66 సెంటర్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. తాండూరులో కూడ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) మంజూరైందన్నారు.అందుకు అడ్మీషన్‌లు కూడ ప్రారంభం అయ్యాయని, 10వ తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశమని చెప్పారు.ఇక్కడ ఆరు రకాల విభాలలో శిక్షణ ఇస్తారని, వాటిల్లో ఇష్టమైన ట్రైడ్‌ను యువత ఎంచుకోని శిక్షణ తీసుకోని ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని తెలియచేశారు.





ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తాండూరు నియోజక అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలియచేశారు. ఇందూరు నుండి పెద్దేముల్ మండల లానికి రూ.6కోట్లతో బీటీ రోడ్డు నిర్మిస్తున్నావంన్నారం. కోటపల్లి ప్రాజెక్టు ద్వార సుమారు 10 వేల ఎకరాల వరకు సాగు నీరు అందిస్తామన్నారు. అధికారుల తీరు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు రావద్దని సూచించారు. అవినీతికి పాల్పడుతున్న కొందరు అధికారుల్లో మార్పు రావాలని కోరారు. అధికారుల పనితీరు బాగుంటేనే మండలానికి, ప్రభుత్వానిక మంచి పేరు వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిఫాల్ సాయన్న, కోటపల్లి ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆంజయ్య, నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, తట్టెపల్లి మాజీ చైర్మన్ నరేందర్, మాజీ సర్పంచ్ ప్రకాశం, కోటపల్లి ఏఎం సీ మాజీ చైర్మన్ బుజ్జమ్మ, జిల్లా మహిళ మాజీ అధ్యక్షురాలు శోభరాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవి శంకర్,రియాజ్, దాసరి చిన్న నర్సిములు బందెప్ప, మహేష్, బందెప్ప, వెంకట్,నర్సింములు, ఆనందచారీ, రవినాయక్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# పశువుల కోటంకు భూమి పూజ

## ఎంపీడీఓ పి. గ్యామా



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 2)ః**
పనుల జాతర కార్యక్రమంలో భాగంగా దోమ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వ్యవసాయ రైతు కిష్టయ్య పొలం వద్ద పశువుల కోటంకు ఎంపీడీఓ గ్యామాచే భూమిపూజ చేయడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్లు నర్సింలు, రాములు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ దుర్గామాత ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ దుర్గామాత ఆలయంలో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి వాయనం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

# ధాన్య లక్ష్మి అవతారమెత్తిన తుల్జా భవాని మాత



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 25)ః** పెద్దేముల్ మండల పెద్దేముల్‌తండాల్లో శ్రావణ మాసంచివరి శుక్రవారం తుల్జా భవాన్ని మాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజారి రాజు పంతులు, గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.శ్రావణ శుక్రవారం చివరి రోజు కావడంతో తుల్జా భవాన్ని మాతను ధాన్య లక్ష్మి అవతార మెత్తించారు.

శ్రావణ మాసం నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. సుమారు తొమ్మిది సంవత్సరాల నుండి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పెద్దేముల్ తండాకు చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు మేహన్‌సింగ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు అధ్వర్యంలో తండాలో సుమారు 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు.శ్రావణ మాసం నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పూజ కార్యక్రమంలో భక్తులు ఎవరైన పాల్గోన వచ్చని పూజారి పంతులు రాజు తెలియచేశారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బౌద్ధనగర్ డివిజన్ కన్వీనర్ లడ్డు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బౌద్ధనగర్ డివిజన్ కన్వీనర్‌గా యువ నాయకులు లడ్డును నియమించారు. గురువారం గణేష్ ఉత్సవ కమిటీ కార్యాలయం బెహతి భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి రావి నూతల శశిధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లడ్డు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా పనిచేసి హిందుత్వ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. తనకు బాధ్యత రావడానికి సహకరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి అలె భాస్కర్, ఉత్సవ కమిటీ సికింద్రాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ భాస్కర్ గిరి, బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఉప అధ్యక్షులు రచమాల కృష్ణమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, అల్లాడి గంగా యాదవ్, శ్రవణ్ ముదిరాజ్, సందీప్ కప్పేరా, మనోహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22):** విద్యార్థులకు విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ఏఎస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకుడు పద్మనాభారెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కంప్యూటర్స్ సాక్షరత్ మిషన్ ఆధ్వర్యంలో ఏఎస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు పద్మనాభారెడ్డి కంప్యూటర్ శిక్షణ పొంది ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికేట్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వేసవిలో ఉచిత కంప్యూటర్ శిక్షణలో భాగంగా కొడంగల్, తాండూర్ బ్రాంచీల్లో మొత్తం 300 మంది విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ పొందినట్లు తెలిపారు.

## అక్రమ అరెస్టులు కాదు చేయాల్సింది హైదరాబాద్ అభివృద్ధి : కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ సేవ్ హైద్రాబాద్ పేరుతో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయాన్నే జ్వరం తో బాధపడుతూ ఇంటివద్దనే ఉన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను జగద్గిరిగుట్ట ఎస్సై వినయ్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తో కలిసి అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ ఆగస్టులు కాదు చేయాల్సింది హైదరాబాద్ అభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్ నగరంలో సమస్యలు చెత్తకుప్పల్ల పేరుకు పోయాయని వాటిని పరిష్కరించే నాధుడే కాంగ్రెస్ ప్రభుత్వం లో కరువయ్యారని